RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 55 పేజీలు - 08 గురువారం 22 జనవరి 2026

## దావోస్ వేదికపై చిరు ప్రత్యక్షం

● సిఎం రేవంత్‌తో కలసి సదస్సుకు హాజరు



తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 21: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో మెగాస్టార్ చిరంజీవి తళుక్కుమన్నారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డితో కలిసి ప్రముఖ సినీనటుడు చిరంజీవి పాల్గొన్నారు. చిరంజీవి తన కుటుంబంతో కలిసి విహారయాత్ర కోసం స్విట్జర్లాండ్‌కు వెళ్లారు. ఈ సమయంలోనే దావోస్ లో ప్రపంచ ఆర్థిక సదస్సు జరుగుతుండటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. చిరంజీవిని అక్కడికి ఆహ్వానించారు. చిరంజీవి ఆ దేశంలోని జ్యూరిక్‌లో ఉన్నారని తెలుసుకున్న ముఖ్యమంత్రి.. సదస్సుకు రావాలని ఆహ్వానించడంతో ఆయన కూడా హాజరయ్యారు. సదస్సు వేదికపై ఆవిష్కరించిన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ ను చిరంజీవి చూశారు. అంతర్జాతీయ వేదికపై తెలంగాణ అభివృద్ధి దృక్పథాన్ని ఈ డాక్యుమెంట్ ప్రతిబింబించింది. అనంతరం చిరంజీవితో రేవంత్ మాట్లాడుతూ ..కుటుంబసభ్యులతో కలిసి 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా చూశానని.. ఎంతో ఆస్వాదించానని తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవికి సిఎం అభినందనలు తెలిపారు.

## ఐరోపా దేశాల తీరుపై ట్రంప్ అసహనం

● అమెరికాలో ఆర్థికంగా ఎంతో అభివృద్ధి సాధించాం

● గ్రీన్ లాండ్‌పై వెనకడుగు లేదన్న ట్రంప్




తొలి అక్షరం/దావోస్,21: ఐరోపా దేశాలపై అమె రికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. ఐరోపా కూటమి సరైన దిశలో వెళ్లడం లేదని విమర్శించారు. పెద్దఎత్తున వచ్చే వలసలపై ఇక్కడ నియంత్రణ లేదన్నారు.

మిగతా2లో...

## జనసేన కార్యకర్త ఇంటికి పవన్

● ప్రమాదంలో చనిపోయిన కుటుంబానికి పరామర్శ ● ప్రమాదబీమా చెక్కు అందచేత



తొలి అక్షరం/విజయవాడ, 21 : రోడ్డు ప్రమాదంలో చనిపోయిన జనసేన కార్యకర్త వసంతరాయలు కుటుంబాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరామర్శించారు. పార్టీ

మిగతా2లో...

## రాముడి పేరు చెప్పకుండా ఎన్నికల్లో నిలబడగలరా..?

● నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం ● టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



తొలి అక్షరం/నిజామాబాద్,జనవరి 21: శ్రీరాముడి పేరు చెప్పకుండా ఎన్నికల్లో నిలబడే దమ్ము బీజేపీకి ఉందా అని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని.. కాంగ్రెస్ తోనే నిజామాబాద్ అభివృద్ధి సాధ్యమని అన్నారు బుధవారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ బీజేపీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

మిగతా2లో...

## దావోస్ సదస్సుకు ఫాలో అప్ హైదరాబాద్ సదస్సు

● వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్‌లో సిఎం రేవంత్ ప్రతిపాదన ● వివిధ సంస్థలతో చర్చలు..ఎంవోయూలు ● వేయికోట్ల ● పెట్టుబడులకు సర్గడ్ సంస్థతో ఎంవోయు ● హైదరాబాద్‌లో రీసెర్చ్ సంస్థ ఏర్పాటుకు బ్లైజ్ అంగీకారం ● రష్మీ గ్రూప్ 12500 కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు



తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 21 : వరల్డ్ ఎననామిక్ ఫోరం ఫాలోఅప్ సదస్సును ఏటా నిర్వహించాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దావోస్‌లో జరుగుతున్న సదస్సులో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. ప్రతి సంవత్సరం జులైలో హైదరాబాద్‌లో దీన్ని నిర్వహించాలని కోరారు. సీఎం ప్రతిపాదనకు గ్లోబల్ బిజినెస్ లీడర్లు, పాలసీ నిర్ణేతలు మద్దతు తెలిపారు. ఇదిలావుంటే వివిధ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయిన సిఎం రేవంత్ పలు రంగాల్లో పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 2026 సదస్సు సందర్భంగా అమెరికాకు చెందిన సర్గడ్ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం కీలక అవగాహన ఒప్పందం

మిగతా2లో...




## మున్సిపల్ ఎన్నికల వేళ 47 మంది కమిషనర్ల బదిలీ

- తక్షణం విధుల్లో చేరాలని ఆదేశం

తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 21 :మున్సిపల్ ఎన్నికలకు ముందు పలువురు కమిషనర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బదిలీలు చేపట్టింది. ఏకంగా 47 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే విధుల్లో చేరాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. ప్రభుత్వ ఆదేశాలను పాటించకపోతే క్రమశిక్షణా చర్యలు తప్పవని కూడా హెచ్చరించింది. ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు సొంత జిల్లాల్లో ఉన్నవారిని, అలాగే ఒకే

మిగతా2లో...

## మున్సిపల్ ఎన్నికలకు మేం సిద్ధం

- స్థానిక సమస్యల ఆధారంగానే ప్రజల తీర్పు
- కాంగ్రెస్‌కు ఓటేస్తే జిల్లాలు ఎత్తేయడం ఖాయం
- మీడియాతో బిఆర్ఎస్ నేత కెటిఆర్



తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 21: మున్సిపల్ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే జిల్లాలు ఎత్తివేయటం ఖాయమని కేటీఆర్ హెచ్చరించారు. స్థానిక సమస్యల ఆధారంగానే మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేస్తారని.. ఫార్ములా ఈ, ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు ఆధారాలు చూపలేక పోయారని అన్నారు. ఫార్ములా ఈ కేసులో దోషులుగా

మిగతా2లో...

## రాజకీయ ప్రయోగశాలగా సింగరేణి

● బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పయనం ● అన్ని రకాలుగా సింగరేణి విధ్వంసం

● ప్రభుత్వం కోరితే సిబిఐ విచారణకు సిద్ధం ● కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 21 : సింగరేణిని రాజకీయ ప్రయోగశాలగా మార్చారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ విధ్వంసం చేస్తున్నాయని ÷ర్ అయ్యారు. నైనీ కోలి విషయంలో కేంద్రం సహకారం అందిస్తోందన్నారు. ఢిల్లీలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ 'సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశారు. బీఆర్ఎస్ ఎలా పనిచేసిందో కాంగ్రెస్ అలానే పనిచేస్తుందన్నారు. దేశ బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి కీలకపాత్ర పోషిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అయితే, తెలంగాణ వచ్చాక సింగరేణికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. సింగరేణి విషయంలో వివాదం నెలకొన్న నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

మిగతా2లో...

## 25న రథసప్తమికి తిరుమలలో ప్రత్యేక వాహన సేవలు

- ఆర్జిత సేవలతో పాటు, విఐపి దర్శనాలు నిలిపివేత



తొలి అక్షరం/తిరుమల,జనవరి 21 : ఈ నెల 25న రథ సప్తమిని వైభవంగా నిర్వహిం చాలని తితిదే ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో బుధవారం తితిదే అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి జిల్లా, తితిదే అధికారులతో శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. రథ సప్తమి నేపథ్యంలో స్వామివారి ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలు రద్దు చేశారు. ఎన్ఆర్ఐలు, చంటి బిడ్డల తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగుల ప్రివిలేజ్ దర్శనాలూ నిలిపివేస్తున్నట్లు తితిదే వెల్లడించింది. తిరుపతిలో జనవరి 24 నుంచి 26 వరకు స్లాటెడ్ దర్శనం టోకెన్ల జారీని రద్దు చేస్తన్నట్లు పేర్కొంది. ప్రొటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడంతోపాటు బ్రేక్ దర్శనాలకు సంబంధించి జనవరి 24న ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబోమని తితిదే తెలిపింది. భద్రత, పార్కింగ్, అన్నప్రసాదాలు, లడ్డూలు, రద్దీ నిర్వహణ, స్వచ్ఛ

మిగతా2లో...



## తెలంగాణలో వైద్యవిద్యకు పెద్దపీట

- అన్ని వర్గాల సంక్షేమమే మా లక్ష్యం
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

తొలి అక్షరం/జగిత్యాల,జనవరి 21: తెలంగాణలో విద్య, వైద్యం, అన్ని వర్గాల సంక్షేమంతోపాటు అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. జగిత్యాల జిల్లా ధర్మపురిలో బుధవారం రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనం, రూ.10 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం, రూ.17 కోట్లతో వాటర్ ప్లాంటు నిర్మాణం, రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

మిగతా2లో...

## హైదరాబాద్‌లో తొలి స్విస్ మాల్

- దావోస్ వేదికగా సిఎం రేవంత్ రెడ్డితో అవగాహన



తొలి అక్షరం/దావోస్,జనవరి 21 : ప్రపంచ ఆర్థిక వేదిక దావోస్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, స్విట్జర్లాండ్‌లోని వాడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి క్రిస్టెల్ లూసియర్ బ్రోడార్‌తో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో భారత్-స్విట్జర్లాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య సహకార పెంపుపై చర్చించారు. ముఖ్యమంత్రి తెలంగాణ రైజింగ్-2047 విజన్‌ను స్విస్ ప్రతినిధులకు వివరించారు.

మిగతా2లో...

# ఐరోపా దేశాల తీరుపై ట్రంప్ అసహనం

(మొదటి పేజీ తరువాయి)

స్విట్జర్లాండ్ లోని దావోస్ వేదికగా జరుగుతున్న 'ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొని ప్రసంగించిన ఆయన.. తన పాలనలో అమెరికా అభివృద్ధి పథంలో అద్భుతంగా దూసుకెళ్తుందన్నారు. దేశంలో ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేశామని, ప్రపంచ ఆర్థిక ఇంజిన్‌గా అమెరికా నిలుస్తోందన్నారు. ఈ సదస్సుకు హాజరైన ఎంతో మంది మిత్రులు, కొందరు శత్రువులకు శుభాకాంక్షలు. నన్ను ఎన్నుకున్నందుకు అమెరికా ప్రజలు సంతోషంగా ఉన్నారు. రెండేళ్ల క్రితం మాది నిర్జీవ ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ఇప్పుడు మళ్లీ సజీవంగా మారింది. ఐరోపాలో కొన్ని ప్రాంతాలకు ఇంకా గుర్తింపు లేదు. ఈ ఖండం అంటే నాకు చాలా ఇష్టం. కానీ, అది సరైన దిశలో వెళ్లడం లేదు. గతంలో జరిగిన నష్టాలను పునరుద్ధరించుకునేందుకు విదేశాలపై సుంకాలు పెంచుతున్నాం. ఇప్పటికే చాలా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నాం అని వివరించారు. అమెరికా వృద్ధిపథంలో దూసుకెళ్తోంది. ఎంతో కాలం వెనెజువెలా కూడా అద్భుతంగా ఉండేది. కానీ, సొంత విధానాలతో వాళ్లకు వాళ్లే నాశనం చేసుకున్నారు. దాడి తర్వాత మాతో డీల్ కుదుర్చుకున్నారు. విండ్‌మిల్స్‌ను తయారు చేసి ఐరోపాకు అమ్ముతున్న చైనా భారీగా లాభాలు పొందుతోంది. పక్షులకు హాని కలిగించే, ప్రకృతిని నాశనం చేసే వాటిని తెలివితక్కువ వారే కొంటారు. ఎనర్జీతో నగదు సంపాదించుకోవాలి కానీ కోల్పోకూడదు అని ట్రంప్ హితవు పలికారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సామ్రాజ్యవాద ధోరణిని కొనసాగిస్తున్నారు. ఇటీవలే వెనిజువెలా అధ్యక్షుడిని కిడ్నాప్ చేసి.. అక్కడి ప్రభుత్వాన్ని తన గుప్పిట్లోకి తెచ్చుకున్న ట్రంప్.. ఈసారి దావోస్ సదస్సులో గ్రీన్‌లాండ్‌ను హస్తగతం చేసుకుంటామని తేల్చి చెప్పారు. ప్రపంచ నేతల ముందే తాము మంచుముక్కను మాత్రమే అడుగుతున్నామని, అది కూడా గ్రీన్‌లాండ్‌కు రక్షణకోసమేనని ఆయన అన్నారు. అంతేకాదు ప్రపంచ ఆర్థిక సదస్సు సాక్షిగా 'భారత్, పాకిస్థాన్ యుద్ధాన్ని నేనే ఆపాను' అని ట్రంప్ పాత పాటే మళ్లీ పాడారు. ఈ ప్రపంచంలో గ్రీన్‌లాండ్‌ను సురక్షింతంగా చూసుకోగల దేశం అమెరికా మాత్రమే. వ్యూహాత్మక స్థావరమైన ఈ దేశాన్ని మేము కొనేందుకు సిద్ధంగా ఉన్నాం. మా ప్రతిపాదనకు అవును, కాదు అని ఎంతమంది చెబుతారు. ఏదిఏమైనా అమెరికా మాత్రం గ్రీన్‌లాండ్‌ను వదులుకోదు. ఇక నాటోకు మేము చాలా నిధులు ఇస్తున్నాం. కానీ, బదులుగా మెరికాకు ఏమాత్రం లబ్ధి చేకూరడం లేదు. యూరప్ సరైన మార్గంలో వెళ్లడం లేదు. కానీ, యూరప్ సంరక్షణకు అమెరికా ఎల్లప్పుడూ ప్రాధాన్యమిస్తుంది. అయితే.. వామపక్ష విధానాల కారణంగా యూరప్ శక్తిసామర్థ్యాలు దారుణంగా తగ్గిపోయాయి. గ్రీన్ ఎనర్జీ, భారీగా వలసలు.. ఆ ప్రాంతాన్ని ఘోరంగా దెబ్బతీశాయి' అని ట్రంప్ వెల్లడించారు.

# దావోస్ సదస్సుకు ఫాలో అప్ హైదరాబాద్ సదస్సు

(మొదటి పేజీ తరువాయి)

కుదుర్చుకుంది. ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం రేవంత్ రెడ్డితో ఆ సంస్థ సీఈఓ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ ముందుకు వచ్చింది. రాబోయే 3 నుంచి 5 సంవత్సరాల్లో రూ.1,000 కోట్ల పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఎమ్ఆర్ఓ కేంద్రాన్ని వరంగల్ లేదా ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. దీంతో రాష్ట్రం.. విమానయాన, ఏరోస్పేస్ రంగాల్లో మరింత బలోపేతమయ్యే అవకాశం ఉంది. అలాగే.. కాలిఫోర్నియా కేంద్రంగా ఉన్న బ్లైజ్ కంపెనీతో మరో ఎంవోయూ కుదిరింది. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వేదికపై సీఎం రేవంత్ రెడ్డితో సీఈఓ దినాకర్ మునగాలా సమావేశమయ్యారు. హెల్త్‌కేర్, మాన్యు ఫ్యాక్చరింగ్, ఎఐ ఎనర్జీ రంగాల్లో పైలట్ ప్రాజెక్టులపై చర్చలు జరిగాయి. తక్కువ విద్యుత్ వినియోగంతో ఎఐహార్డ్‌వేర్, ఫుల్-స్టాక్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో బ్లైజ్ సంస్థ అగ్రగామి. ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్‌లో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ విస్తరణకు బ్లైజ్ నిర్ణయం తీసుకుంది. ఈ ఒప్పందంతో తెలంగాణలో ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్, ఎఐ రంగాలకు ఊపిరి లభించనుంది. తెలంగాణను ఎఐ డేటా సెంటర్ హబ్‌గా మార్చడమే లక్ష్యమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఎఐ ఇన్నోవేషన్ హబ్ ప్రారంభంకానుందని మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. అంతేకాకుండా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం రష్మి గ్రూప్‌తో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన భారీ ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణలో రష్మి గ్రూప్ ఆధునిక స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. దీనికి సుమారు 12,500 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలో 12 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్ష ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంది. డ్టకైల్ ఐరన్ పైపుల తయారీలో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన రష్మి గ్రూప్... ఆసియా, యూరప్, ఆఫ్రికా, అమెరికా దేశాల్లో విస్తృత కార్యకలాపాలు నిర్వహిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అవసరమైన అన్ని అనుమతులు, బొగ్గ లింకేజీలు అందిస్తామని హామీ ఇచ్చింది. గ్రీన్ మాన్యు ఫ్యాక్చరింగ్, సర్క్యులర్ ఎకానమీ విధానాలపై కూడా భాగస్వామ్య చర్చలు జరిగాయి. కాగా.. సీఎం రేవంత్.. జనవరి 20 నుంచి 23 వరకు దావోస్‌లోని డబ్ల్యూఈఎఫ్ 2026 సదస్సులో పాల్గొననున్నారు. పర్యటనలో సీఎంతో పాటు ఐటీ, పరిశ్రమల మంత్రులు డి.శ్రీధర్ బాబు, పొంగులేటి స్పెషల్ చీఫ్ సెక్రెటరీలు జయేశ్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి తదితరులు ఉన్నారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను ప్రపంచ నాయకులు, సీఈఓల ముందు ప్రదర్శించడమే ప్రధాన లక్ష్యంగా రేవంత్ దావోస్ పర్యటన కొనసాగుతోంది.

# మున్సిపల్ ఎన్నికలకు మేం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

చెప్తోన్న గ్రీన్ కోత్‌తో దావోస్‌లో రేవంత్ చర్చలు జరుపుతున్నారని అన్నారు . మున్సిపల్ ఎన్నికల్లో కేసీఆర్, నేను ప్రచారం చేసేదేమీ ఉండదని.. సర్పంచ్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రచారం చేసినా కాంగ్రెస్ సాధించింది ఏమీ లేదని అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికల్లో 40 శాతం సర్పంచులను గెలిచామని.. మున్సిపల్ ఎన్నికల్లో కూడా మెజారిటీ సీట్లు గెలుస్తామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత జీహెచ్ఎంసీ ఎన్నికలు జరుగుతాయి. జిల్లా పరిషత్ ఎన్నికలు పెట్టే అలోచనలో ప్రభుత్వం లేదు. జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత అసెంబ్లీ ఎన్నికలేనన్నారు. మున్సిపల్ ఎన్నికలకు అన్ని రకాల ఏర్పాట్లు చేసుకున్నామని.. శివరాత్రి లోపలే మున్సిపల్ ఎన్నికలు ముగిస్తారని కేటీఆర్ పేర్కొన్నారు. బస్తీబాట కార్యక్రమంతో క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసు కుంటున్నాం. పదేళ్లలో మేము చేసినవి.. కాంగ్రెస్ రెండేళ్లుగా చేయనివి గుర్తు చేస్తున్నామని కేటీఆర్ తెలిపారు. సర్వేలు, అభ్యర్థి బలాలు ఆధారంగా అభ్య ర్థుల ఎంపిక ఉంటుందన్నారు. ఎన్నికల్లో జనసేన సహా ఎవరైనా పోటీ చేయొచ్చు. క్షేత్రస్థాయిలో బలముంటే తప్ప.. స్థానిక ఎన్నికల్లో గెలవటం ఈజీ కాదు. జిల్లాలను ఎత్తేసే ప్రయత్నం జరుగుతుంది. జనగాం, నారాయణ పేట, వనపర్తి, సిద్దిపేట, సిరిసిల్ల, నిర్మల్, మంచిర్యాల జిల్లాలను ఎత్తేస్తారనే ఆందోళన ఉంది .జిల్లాలు ఉండాలా.. పోవాలా..? అనేది మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలే నిర్ణయిస్తారు. బొగ్గు కుంభకోణంపై సీబీఐ విచారణ కోరే దమ్ముందా..? రేవంత్ రెడ్డి చేస్తోన్న తుగ్గగ్ పనులతో జంట నగరాల అస్థిత్వం దెబ్బ తింటుంది . సినిమా టిక్కెట్లు పెంచేది లేదని యూ టర్న్ తీసుకున్నారు. మున్సిపాలిటీల వారీగా బీఆర్ఎస్ ఇంచార్జ్‌లు నియమిస్తున్నాం. మున్సిపల్ ఎన్నికల కోసం ప్రతీ ఉమ్మడి జిల్లాకు ఇంచార్జ్ నియమించామని.. 8 ఉమ్మడి జిల్లాల సన్నాహక సమావేశాలు పూర్తి చేశామని పేర్కొన్నారు. జిల్లాల తొలగిస్తారని ప్రచారం జరుగుతుంది. దీనితో చాలా చోట్ల ప్రజల్లో ఆందోళన ఉన్నదని కేటీఆర్ అన్నారు. కొత్త జిల్లాలు చేసిన పట్టణాల్లో జిల్లాలు ఎత్తేసారు అనే భావనలో ఉన్నారు. ప్రజలు అంతా కూడా ఆందోళ నలో ఉన్నారు. జిల్లాల అంశాన్ని ప్రధాన అస్త్రంగా మున్సిపల్ ఎన్నికలలో ప్రచారం చేస్తామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నికల కో ఆర్డినేటర్లను పెడుతున్నాం.స్థానిక నాయకులు ఎవరికి టికెట్ ఇవ్వాలని డిసైడ్ చేస్తారు.ఎన్నికలు లేని నాయకులు, ఎమ్మెల్యేలను మున్సిపల్ ఎన్నికల దగ్గర ఇంచార్జ్ లుగా నియమిస్తాం.లోకల్ ఎన్నికలు కాబట్టి లోకల్ వాళ్లే ప్రచారం చేస్తారు.స్థానికత ఆధారంగా ప్రచారం నిర్వహించనున్నట్టు కేటీఆర్ వెల్లడించారు.స్థానిక సమస్యలను ఎజెండాగా ముందుకు తీసుకొని ముందుకు వెళ్తాం. ముఖ్యమంత్రి హార్వర్డ్ వెళ్లి మంచిగా తిరిగి వస్తారు అనుకుంటున్నా. పఠాన్ చెరువు ఎమ్మెల్యే కూడా మా బీఆర్ఎస్ పార్టీనే గెలిపించాలి అంటున్నారు. మేము కూడా అదే అంటున్నామని కేటీఆర్ స్పష్టం చేశారు.పార్టీ మారిన తర్వాత ఆయా నియోజకవర్గాలలో వారికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాటం చేస్తున్నారు.సింగరేణిపై మంత్రులు మాట్లాడడం లేదు. సింగరేణిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి.ఒక్క వైపు ఫార్ములా ఈ అంటాడు. అందులో ప్రూవ్ చెయ్యి.ఇక్కడ ఫార్ములా ఈపై విచారణ అంటాడు. అక్కడ దావోస్‌లో గ్రీన్ కోత్‌తో చర్చలు జరుపుతున్నారు.ఒక్క దగ్గర మంచోళ్ళు అవుతారు. మరో దగ్గర చెడ్డోళ్లు అవుతారు ఎలా..? హైద్రాబాద్ కార్పొరేషన్ ఒక్కటే ఉండే మేమేం మార్చ లేదు. రేవంత్ రెడ్డి జవాబు చెప్పాలి. రేవంత్ రెడ్డి తుగ్లక్, సమాధానం చెప్పే వరకు ఆయన వెంబడి పడుతాన్నారు. రేవంత్‌లో రాము ఉన్నాడు.. రెమో ఉన్నాడని కేటీఆర్ అన్నారు. ఉదాహరణకు సినిమా టికెట్లు పెంచం అంటాడు , మరోవైపు సినిమా టికెట్లు పెంచుతూ జీవో ఇస్తారు. సర్వాయి పాపన్న పేరు మీ ద జనగామ జిల్లా చేస్తాం అన్నారు కానీ ఇప్పుడు మళ్ళీ అదే జిల్లాను తొలగిస్తాం అన్నారు. అందుకే ఆయన రాము రెమో అని అన్నానని చెప్పుకొచ్చారు కేటీఆర్.

# మున్సిపల్ ఎన్నికల వేళ

(మొదటి పేజీ తరువాయి)

చోట మూడేళ్లు దాటిన వారిని మార్చేసినట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. బదిలీ అయిన వివరాలు ఇలా ఉన్నాయి. సి.వి.ఎన్. రాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), ఆదిలాబాద్ మున్సిపాలిటీ, ఉమా మహేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), ప్రస్తుతం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో సెక్రటరీగా పని చేస్తున్నారు., కె. సమ్మయ్య, సెక్షన్ ఆఫీసర్, సచివాలయం హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. కీర్తి నాగరాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), చొప్పదండి మున్సిపాలిటీకి, టి. మనోహర్, మేనేజర్, రాయికల్ మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్‌గా విధులు.ఎ. శ్రీనివాసరావు, ఎంపీడీఓ, ఎదులాపురం మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్‌గా విధులు.ఎం. రామదుర్గ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), హాలియా మున్సిపాలిటీ.నజీబ్, మేనేజర్, భూత్పూర్ మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్‌గా (ఓడీ ప్రాతిపదికన).నాగరాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), అమర్చింత మున్సిపాలిటీ.కె. సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్.టి. రమేష్, మేనేజర్, బెల్లంపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ జె. సంపత్, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), ములుగు మున్సిపాలిటీ. ఎం. రామచంద్రరావు, ఎంపీఓ, కల్లూరు మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్‌గా (ఓడీ ప్రాతిపదికన).ఎం. మునావర్ అలీ, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), తిరుమలగిరి మున్సిపాలిటీ. జి. రాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), క్యాతనపల్లి మున్సిపాలిటీ. పి. చంద్రశేఖర్ రావు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), కొల్లాపూర్ మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు. ఈ ఉత్తర్వులు తక్షనమే అమల్లోకి వచ్చాయి.



# సరూర్ నగర్ చెరువు పునరుద్ధరణ

## • హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 21:** సీఎం ఆదేశాలతో సరూర్‌నగర్ చెరువును పునరుద్ధరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్‌ను ప్రభుత్వ అనుమతితో హైడ్రా టేక్ ఓవర్ చేసిందని చెప్పారు. మార్చి నాటికి పూర్తిస్థాయిలో చెరువును అభివృద్ధి చేస్తామన్నా రు. బుధవారం ఆయన సరూర్‌నగర్ చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సుమారు 150 ఎకరాల్లో ఉండే చెరువు ప్రస్తుతం 90 ఎకరాలే ఉందన్నారు. గతంలో జరిగిన నిర్మాణాల జోలికి వెళ్లకుండా 90 ఎకరాలను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. చెరువులోకి మురుగు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

# జనసేన కార్యకర్త ఇంటికి పవన్

(మొదటి పేజీ తరువాయి)

క్రియాశీల బీమా చెక్‌ను మృతుని కుటుంబానికి స్వయంగా అందజేశారు. ఈ మేరకు ఆయన కృష్ణా జిల్లా కృత్తివెన్ను మండలం పెద చందాల గ్రామంలో బుధవారం పర్యటించారు. చందు వీర వెంకట వసంతరాయలు ఇటీవల జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన జీవించి ఉండగానే అవయవదానానికి అంగీకరించారు. ఆయన మరణించినప్పటికీ ఆరుగురిలో సజీవంగా ఉంటారని పవన్ చెప్పారు. వారి కుటుంబానికి ప్రభుత్వం సహా తాను బాసటగా ఉంటానని పవన్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారుపవన్‌తో పాటు ఎమ్మెల్యేలు కాగిత కృష్ణ ప్రసాద్, మండలి బుద్ధప్రసాద్, రామకృష్ణ, విక్కుర్తి శ్రీనివాస్.. వసంతరాయలు ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. జులైలో వసంతరాయలు రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. కుటుంబసభ్యులు వసంతరాయలు అవయవాలను దానం చేసి ఐదుగురికి కొత్త జీవితం ఇచ్చారు. అంత బాధలోనూ కుటుంబ సభ్యులు మంచి నిర్ణయం తీసుకున్నందుకు నా ధన్యవాదాలు. నేను స్వయంగా వారితో మాట్లాడి ధైర్యం చెప్పేందుకు వచ్చాను. వారి కుటుంబానికి ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అండగా నిలబడ్డారు. ప్రభుత్వ పరంగా కూడా వారికి చేయూతను ఇవ్వాలని కలెక్టర్‌ను కోరాను. వసంతరాయలు బిడ్డకు వినికిడి లోపం ఉన్నందున ఆపరేషన్ ఉచితంగా చేయించేలా చర్యలు తీసుకుంటాం. టీటీడీ ద్వారా ఆస్పత్రిలో చికిత్సకు ఏర్పాట్లు చేస్తాం. నా రాక సందర్భంగా స్వాగతం పలికిన కూటమి నేతలందరికీ ధన్యవాదాలు' అని అన్నారు.

# రాజకీయ ప్రయోగశాలగా సింగరేణి

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశాయని ఆరోపించారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ వెళ్తోందని విమర్శించారు. సింగరేణి రాజకీయ ప్రయోగశాలగా మారిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో అనేక రకాల అక్రమాలు జరిగాయి. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు విద్యుత్ కోసం తెలంగాణకు నైనీ కోల్ బ్లాక్ కేటాయించారు. దానికి కేంద్రం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలున్నాయి. గతంలో నైనీ కోల్ బ్లాక్ టెండర్ల పక్రియలో సీఎం జోక్యం చేసుకొని రద్దు చేశారు. సింగరేణి మైనింగ్‌కు ముందుకొస్తే బీఆర్ఎస్ ప్రైవేటు సంస్థకు కట్టబెట్టిందన్నారు. బొగ్గు గనుల కొరత ఉందని తెలిసి ప్రైవేటు వ్యక్తులకు ఎలా ఇస్తారని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. సింగరేణి, నైనీ కోల్ బ్లాక్ అక్రమాలపై చర్చ జరగాలని, సీబీఐ దర్యాప్తునకు రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఒడిశాలో బీజేపీ వచ్చాక అక్కడి ప్రభుత్వంతో అనుమతులపై చర్చించాను. నైనీ బొగ్గు గనులకు చివరి పర్మిషన్ వచ్చాక పనులు ఎందుకు ఆలస్యం చేశారు? బీఆర్ఎస్ హయాంలోనూ అనేక అక్రమాలు జరిగాయి. ఆరోజు కొందరు వ్యక్తులకు లాభంగా చేకూరేలా వ్యవహరించారు. సింగరేణి భవిష్యత్తు ప్రమాదకరంగా మార్చారు. సంస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలని అన్నారు. కలో ఇండియాలో విలీనంపై మాట్లాడుతూ పరిశీలిస్తున్నామని అన్నారు. మెట్రో రెండో దశ తదితర అంవాలపైనా ఆయన తన అభిప్రాయాలు వెల్లడించారు. అందుకే సిఎంకు లేఖరాశానని అన్నారు.

# 25న రథసప్తమికి తిరుమలలో ప్రత్యేక వాహన సేవలు

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలు, అత్యవసర సేవల విషయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భక్తులను ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, గ్యాలరీల్లో, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. రథసప్తమి రోజున వాహన సేవల వివరాలు.. ఇలావున్నాయి. తెల్లవారుజామున 5.30 నుంచి 8 గంటల వరకు సూర్యప్రభ వాహనం, ఉదయం 9 నుంచి 10 గంటల వరకు చిన్నశేష వాహనం ఉంటుంది. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గరుడ వాహనం తరవాత మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకు హనుమంత వాహనం నిర్వహిసతారు. మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు చక్రస్నానం చేపడతారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు కల్పవృక్ష వాహనం, సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8 నుంచి 9 గంటల వరకు చందప్రభ వాహనంతో ముగుస్తుంది.

# హైదరాబాద్‌లో తొలి స్విస్ మాల్

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లో ప్రపంచంలోనే తొలిసారి 'స్విస్ మాల్' ఏర్పాటు చేయాలనే ఆలోచనను ముఖ్యమంత్రి ప్రతిపాదించగా, స్విస్ బృందం వెంటనే సానుకూలంగా స్పందించింది. ఇద్దరు ముఖ్యమంత్రులు ఫుట్‌బాల్ ఆటగాళ్లే కావడంతో, క్రీడల రంగంలో భాగస్వామ్యంపై కూడా విస్తృతంగా చర్చించారు. క్రీడా శిక్షణ, మౌలిక వసతుల అభివృద్ధిలో కలిసి పనిచేయవచ్చని అభిప్రాయపడ్డారు. సంస్కృతి, విద్య, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ రంగాల్లో.. ముఖ్యంగా హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్, క్రీడల విభాగాల్లో.. పరస్పర సహకారానికి అవకాశాలపై లీడర్లు అభిప్రాయాలు పంచుకున్నారు. రిటైల్ , లైఫ్ సైన్సెస్‌లో రంగాల్లో అవకాశాలపై చర్చించారు. మహిళా సాధికారతకు సంబంధించి స్వయం సహాయక సంఘాల కార్యక్రమాలపై స్విస్ బృందం ఆసక్తి కనబరిచింది. సహకార అంశాలు పరిశీలించేందుకు త్వరలోనే స్విట్జర్లాండ్ బృందం హైదరాబాద్‌కు వస్తుందని వాడ్ రాష్ట్ర పరిశ్రమలు, ఆర్థిక శాఖ మంత్రి ఇసబెల్ మోరెట్ తెలిపారు.

# రాముడి పేరు చెప్పకుండా ఎన్నికల్లో నిలబడగలరా..?

(మొదటి పేజీ తరువాయి)

పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ నాయకుల తప్పిదాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయని.. వాటిపై నోటీసులు ఇస్తే బాధ ఎందుకని అన్నారు.సింగరేణి విషయంలో పస లేని ఆరోపణలు చేస్తున్నారని.. సింగరేణి కాంట్రాక్టులు బీఆర్ఎస్ హయాంలో జరిగినవి అని అన్నారు. ఆరోపణలపై ఆధారాలు ఉంటే చర్చకు సిద్ధంగా ఉన్నామని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ హయాంలో 20 శాతం ఎక్సెస్ టెండర్లు జరిగాయని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినాక అన్ని శాఖలను ప్రక్షాళన చేశామని.. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో జరిగిన లోపాలను సరిదిద్దుతున్నామని అన్నారు. కేటిఆర్, హరీష్ రావులు బట్ట గాల్చి మీద వేసే ప్రయత్నం చేస్తున్నారని.. ఎన్నికల లబ్ధికోసం నోటీసులు ఇస్తున్నారనేది సమంజసం కాదని అన్నారు.ఫోన్ ట్యాపింగ్ అనేది అత్యంత నేరం..అలాంటి నేరం బీఆర్ఎస్ నాయకులు చేసారని.. సినీ నిర్మాత తారలు,స్వంత పార్టీ ఎమ్మెలేల ఫోన్ లు కూడా ట్యాప్ చేసారని అన్నారు మహేష్ కుమార్ గౌడ్. సిట్ విచారణలో రాజకీయ కక్ష కోణం ఎక్కడా లేదని.. నిజంగా తప్పు చేయకుంటే వివరణ ఇచ్చే ప్రయత్నం చేయాలని అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కాంగ్రెస్ ఇచ్చిన సింగరేణి కాంట్రాక్టులు, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన టెండర్లపై చర్చకు రావాలని అన్నారు మహేష్ కుమార్ గౌడ్. సిఎం బంధువు సృజన్ రెడ్డిపై ఆరోపణలు చేసి దెబ్బ తీయాలనే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

# తెలంగాణలో వైద్యవిద్యకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 'జిల్లాలో ఇంటిగ్రేటెడ్ మోడల్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు కేటాయించాం. ఒకే ప్రాంగణంలో విద్య, ఆటలు, హాస్టల్, ల్యాబ్స్, డైనింగ్, క్రీడలు అన్నీ ఉండేలా ప్రణాళిక రూపొందించాం. పేద కుటుంబాల పిల్లలకు మంచి అవకాశాలు ఇస్తే వారు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని మేం నమ్ముతున్నాం. వెనుకబడిన వర్గాలు చదువులు, ఉద్యోగాల్లో, సమాజ నిర్మాణంలో ముందుకు రావాలంటే ప్రభుత్వం తరఫున చేయాల్సిన కృషి చేస్తున్నాం. అభివృద్ధి అంటే కేవలం భవనాల నిర్మా ణం కాదు, ప్రజల జీవితాల్లో మార్పు రావడం. ఎన్నికల సమయంలో చేసిన హామీలను ఒక్కొ క్కటిగా అమలు చేస్తున్నాం. పారదర్శకత, నిబద్ధత, సంకల్పంతో ముందుకు సాగుతున్నాం' అని భట్టి అన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులు ఆదర్శంగా నిలవాలి: మేడిపల్లి సిఐ గోవింద్ రెడ్డి



**తొలి అక్షరం/మేడిపల్లి/జనవరి 21:** ప్రజలకు ప్రభుత్వానికి అధికారులకు వారధిగా నిలిచే పాత్రికేయులు ట్రాఫిక్ రూల్స్ ను పాటించే విషయంలో సైతం ఆదర్శంగా నిలవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దని మేడిపల్లి సిఐ గోవింద్ రెడ్డి అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసం ఉత్సవాల్లో భాగంగా బుధవారం మేడిపల్లి మండల పరిధిలోని పాత్రికేయులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందరెడ్డి మాట్లాడుతూ.. సమాజంలోని మంచి చెడులను, ప్రతి అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి వారిలో చైతన్యం కలిగించే పాత్రికేయులు ట్రాఫిక్ నిబంధనలను సైతం విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. కానీ ప్రజలకు వివరించే ముందు పాత్రికేయులు సైతం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వార్తల సేకరణ కోసం హడావిడిగా ప్రయాణించే పాత్రికేయులు హెల్మెట్ ధరించే విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ అనేక కార్యక్రమాల్లో పాల్గొనే పాత్రికేయులు సమాజానికి ఎంతో అవసరమని, ఏ ఒక్క పాత్రికేయుడికి హాని జరిగినా సమాజం పై ఎంతో ప్రభావం చూపుతుందని అన్నారు. విధి నిర్వహణలో హడావిడిగా తిరిగే పాత్రికేయులు తమ కుటుంబాన్ని సైతం దృష్టిలో ఉంచుకోవాలని వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్లు సీటు బెల్టులు ధరించడంతో పాటు అన్ని రకాల నియమాలను పాటించాలని కోరారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది పాత్రికేయులు ట్రాఫిక్ నిబంధనలపై ప్రతిజ్ఞ చేశారు.

# క్రీడల ప్రోత్సాహానికే సీఎం కప్

- సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు,పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్
- పెంజర్లలో ఘనంగా సీఎం కప్ ప్రారంభం






**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 21:** క్రీడాకారులను ప్రోత్సహించి క్రీడల్లో వారి ప్రతిభను వెలికి తీసేందుకే రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్- క్రీడా పోటీలను నిర్వహించిందని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు,పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ అన్నారు. బుధవారం కొత్తూరు మండలంలోని పెంజర్ల ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన సీఎం కప్ క్రీడలను సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువకులు, మహిళలు, చిన్నారులకు క్రీడా అవకాశాలను కల్పించడం ఈ క్రీడల ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. చదువుతో పాటు క్రీడలు ఉంటే శారీరక,మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు నాయకత్వ లక్షణాలు,టీమ్ వర్క్ గురించి నేర్చుకుంటారని క్రీడాకారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రఘుపతి రెడ్డి,పిడి టీచర్ మోనాలిసా, దేశాల జైపాల్,మహబూబ్, హనుమంత్,హై స్కూల్ ఉపాధ్యాయులు,గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధిపత్య రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలని నార్కెట్‌పల్లి ఎస్ఐకి వినతి పత్రం

- గ్రామాలలో శాంతి వాతావరణం నెలకొల్పాలి:పల్లగొర్ల మోదీరాందేవ్




**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 21:** జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్ల ఉన్నందున గ్రామాలలో శాంతి వాతావరణం నెలకొల్పి పోలీస్ పికెట్ల ఏర్పాటు చేయాలని నార్కట్పల్లికి నూతనంగా వచ్చిన ఎస్ఐ విష్ణు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది తదనంతరం వారిని సన్మానించారు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ ఎడ్ల మహాలింగం,రమేష్ చారి, వారు మాట్లాడుతూ, జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్లు జరగనున్నాయి. ఈ ఎలక్షన్లు శాంతియుతంగా, న్యాయంగా జరిగేలా చేయడానికి మీ పోలీస్ శక్తి అవసరం. కాబట్టి, గ్రామాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి శాంతియుతంగా ప్రజాస్వామ్యంగా ఎలక్షన్లు జరపాలని కోరడం జరిగింది పోలీస్ పికెట్ల ఏర్పాటు: జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్ సంబంధిత ప్రాంతాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలి. ఇవి 24 గంటల పాటు పనిచేసేలా చూడాలి. ప్రజల భయాందోళన నివారణకై: గ్రామాలలో ప్రజలు భయం లేకుండా, సజావుగా ఎలక్షన్లలో పాల్గొనేలా ప్యాట్రోలింగ్ పెంచి అన్ని చర్యలు తీసుకోవాలి. కుల, రాజకీయ ఆధిపత్య నియంత్రణ: గ్రామాలు, మున్సిపల్ ప్రాంతాలలో కుల, రాజకీయ ఆధిపత్యాలు ఎక్కువగా ఉన్నందున, వాటిని నియంత్రించి ఆధిపత్య రాజకీయాలకు గట్టి అడ్డుకట్ట వేయాలి. స్వేచ్ఛా ఓటు హక్కు: ప్రజలు తమ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని అవరోధాలను తొలగించి, పూర్తి రక్షణ కల్పించాలి. ప్రజాసేవపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు ఎలక్షన్ లో పాల్గొనే విధంగా ధైర్యంని కల్పించాలి నామినేషన్ వెయ్యకుండా కిడ్నాప్లు చేస్తామని బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి మందు, డబ్బు పంపిణీ నివారణ: ఎలక్షన్ల సమయంలో ఓట్ల కోసం మందు, డబ్బు పంచే చర్యలకు గట్టి అడ్డుకట్ట వేయాలి. సమాచారం తెలిసిన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ అగ్రవర్ణ పేదలపై దాడులు జరగకుండ అడ్డుకోవాలి. జిల్లా ఎస్పీ ని కోరడం జరిగింది ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీసీ యువజన సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, బీసీ సంఘం నాయకులు రమేష్ చారి, సూరయ్య,మణిల్, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల భవిష్యత్తుకు 'సాక్షి' భరోసా: మర్కజీ హైస్కూల్‌లో స్టడీ మెటీరియల్ పంపిణీ




**తొలి అక్షరం/హనుమకొండ: జనవరి 21:** పదో తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అండగా నిలిచేందుకు సాక్షి మీడియా గ్రూప్ మరో అడుగు ముందుకు వేసింది. సాక్షి సర్కులేషన్ మేనేజర్ ఆదేశాల మేరకు, హనుమకొండలోని చారిత్రాత్మక మర్కజీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మ్యాథమెటిక్స్ మరియు ఫిజికల్ సైన్స్ స్టడీ మెటీరియల్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సాక్షి డిస్ట్రిక్ట్ ఇంచార్జి రాకేష్ వర్మ గారి నేతృత్వంలో జరిగింది. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గణితం మరియు భౌతిక శాస్త్రం వంటి కీలక విషయాల్లో సులువుగా పట్టు సాధించి, 10/10 ఈూా సాధించడమే లక్ష్యంగా ఈ మెటీరియల్‌ను రూపొందించారు. పరీక్షల దృష్ట్యా తక్కువ సమయంలో ఎక్కువ సిలబస్‌ను కవర్ చేసేలా, నిపుణులచే రూపొందించబడిన ప్రశ్నలు మరియు సమాధానాలు ఇందులో ఉన్నాయ "విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, మారుతున్న పరీక్షా విధానాలకు అనుగుణంగా స్మార్ట్ ప్రిపరేషన్ సాగించాలి. సాక్షి అందిస్తున్న ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థుల్లోని భయాన్ని పోగొట్టి, ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. ఈ అవకాశాన్ని మర్కజీ పాఠశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆశిస్తున్నాము. సాక్షి మీడియా సామాజిక బాధ్యతగా చేస్తున్న ఈ కృషిని మర్కజీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు. క్లిష్టమైన సబ్జెక్టులైన మ్యాథ్స్ మరియు ఫిజిక్స్‌పై ప్రత్యేక దృష్టి సారించి మెటీరియల్ అందించడం విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందని వారు పేర్కొన్నారు. డిస్టిక్ ఇంచార్జి రాకేష్ వర్మ అందజేయడం జరిగింది.

# వైభవోపేతంగా వేణుగోపాల స్వామి రథోత్సవం

- దేవునిపల్లిలో కన్నుల పండువగా ఉత్సవాలు
- వేణుగోపాలుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి. గ్రామ సర్పంచ్ కుర్వ లలిత మల్లేష్





**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 21:** రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలం దేవునిపల్లి గ్రామంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో రథోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ కురువ లలిత మల్లేష్ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అత్యంత సుందరంగా అలంకరించిన రథంపై రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామివారిని కొలువుదీర్చి గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. వేదమంత్రాల నాదం, మంగళవాయిద్యాల మధ్య రథోత్సవం వైభవంగా సాగింది. రథోత్సవాన్ని తిలకించేందుకు పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. "గోవిందా గోవిందా", "జయ జయ వేణుగోపాల" నామస్మరణలతో దేవునిపల్లి మార్మోగింది. భక్తులు స్వామివారి రథాన్ని లాగుతూ తమ భక్తిని చాటుకున్నారు. వేద ఘోషలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. ఈ సందర్భంగా సర్పంచ్ కురువ లలిత మల్లేష్ మాట్లాడుతూ... గ్రామ సుభిక్షంగా సిరి సంపదలతో కళకళలాడాలని ఆ వేణుగోపాలుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలు తరతరాలకు అందేలా ప్రతి సంవత్సరం ఇలాంటి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారవచ్చు

- ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి
- విద్యార్థులు,యువత ట్రాఫిక్ రూల్స్ పాటించాలి
- అరైవ్ అలైవ్' ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో సి ఐ లు వెంకన్న రంజిత్ కుమార్







**తొలి అక్షరం/హనుమకొండ: జనవరి 21:** పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో హన్మకొండ లోని లా కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు,యువత ట్రాఫిక్ రూల్స్ పాటించడంతో పాటు తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని కాజీపేట ట్రాఫిక్ సిఐ వెంకన్న సూచించారు. ఈ సందర్భంగా కాజీపేట ట్రాఫిక్ సిఐ వెంకన్న,సుబేదారి సిఐ రంజిత్ కుమార్ లు మాట్లాడుతూడ. రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో కీలకమని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు,యువత ట్రాఫిక్ నియమ నిబంధనలను కచ్చితంగా పాటించడమే కాకుండా,తమ తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులకు కూడా ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,అది చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా ప్రాణ రక్షణకు అత్యంత అవసరమని తెలిపారు. అలాగే కారులో ప్రయాణం చేసే వారు డ్రైవర్‌తో పాటు ప్రయాణికులు కూడా సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. యువత చెడు వ్యసనాలు,గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపు నిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ట్రాఫిక్ నియమ నిబంధనల పాటింపు ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో సి ఐ లు వెంకన్న,రంజిత్ కుమార్, ఎస్సై లు కనక చంద్రం,శ్రావణ్ కుమార్,రవీందర్ రెడ్డి,ట్రాఫిక్ విభాగం సిబ్బంది,లా కళాశాల విద్యార్థులు,యువకులు,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 21:** రామన్నపేట పట్టణ కేంద్రంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి కాలనీలో శ్రీ మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పద్మశాలి కులస్తులందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో భక్త మార్కండేయకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి, ఉపాధ్యక్షులు సూరెపెల్లి యాదగిరి, ప్రధాన కార్యదర్శి కైరంకొండ నాగభూషణం,బోడ మార్కండేయ, వనం విఠల్,కొంగరి నరసింహ, మహేశ్వరం అశోక్,చిందం ఉమాకాంతం,గంజి చంద్రయ్య, దొంత సత్తయ్య,గంగుల మురళి,దొంత నాగరాజు,అశోక్,నారాయణ, అంబదాస్,గండూరి నరేష్,సూరెపేల్లి జగన్,ధనంజయ, యాదగిరి,రవి, రమేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సిరిపురంలో ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 21:** మండలంలోని సిరిపురం గ్రామంలో మార్కండేయ స్వామి జయంతి సందర్భంగా మార్కండేయగుడిలో ప్రత్యేక పూజలు ఉత్సవ కమిటీ మరియు నిర్మాణ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. పద్మశాలి కుల దైవమైన భక్త మార్కండేయను భక్తిశ్రద్ధలతో కొలిచి,తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ వేడుకలలో గ్రామ ఉపసర్పంచ్ మూడుదుడ్ల అనూష రమేష్,మాజీ ఉపసర్పంచ్,వార్డ్ మెంబర్ పున్న వెంకటేశం,వార్డు సభ్యులు జెల్ల సూర్య కళ శ్రీనాథం,సంఘశెట్టి మహేష్, నిర్మాణ కమిటీ అధ్యక్షులు గుండు రాములు,ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాపోలు విశ్వనాథం,పద్మశాలి సంఘం అధ్యక్షులు జెల్ల శ్రీనివాసు, మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మి నర్సు,బడుగు రమేష్,పున్నవెంకటేశం, మిర్యాల భాస్కర్,భారత మృత్యుంజయ, సాయిని శేఖర్,రాపోలు లక్ష్మమ్మ సత్తయ్య, జెల్లా లక్ష్మీనారాయణ, రాపోలు రమేష్,కొంగరి వెంకటేశం, రాపోలు శ్రీశైలం,పున్న పిచ్చయ్య మరియు గ్రామ ప్రముఖులు,కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహణ






**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 21:** రామన్నపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్లో మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో రామన్నపేట ఎంఈఓ గవ్వ. జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రథమ బహుమతి బి సాత్విక గర్ల్స్ హైస్కూల్ రామన్నపేట పి. వర్ష జడ్పిహెచ్ఎస్ జనపల్లి తృతీయ బహుమతి బి నిషావత్ జడ్పీహెచ్ఎస్ మునిపంపుల లకు బహుమతులు అందించి అభినందించినారు ఈ కార్యక్రమంలో సోషల్ టీచర్స్ ఆర్ .స్వరూపారాణి ఎం ప్రేమ లత బి నర్సిరెడ్డి త్రివేణి ప్రసాద్ శంకర్ కొండల్ రెడ్డి మహేష్ విజయ సప్రిన్ తదితరులు పాల్గొన్నారు

## పెద్దవంగరలో ఘోర రోడ్డు ప్రమాదం

**- చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం తరలింపు**



**పెద్దవంగర జనవరి 21 తొలి అక్షరం:** బుధవారం రోజునా సాయంత్రం ఐదు గంటల సమయంలో, పెద్దవంగర పెట్రోల్ బంక్ సమీపంలో ఒక కారు TG 26 6752 మరియు బైకుకు ఝా27జ5492 ఆక్సిడెంట్ బైక్ పై తొర్రూర్ నుంచి రంగపురం వైపు వెళ్తున్న రంగపురం గ్రామస్తులైన వల్లపు రమేష్ 34 కన్నెబోయిన అనిల్,26 తీవ్ర గాయాలయ్యాయి కారు నడుపుతున్న నునావత్ సోనేష్ = దుబ్బ తండా మరిపెడ, వారి కుటుంబ సభ్యులతో హైదరాబాద్ వెళ్లి మళ్లీ మరిపెడ వైపు తిరిగి వస్తుండగా ఈ సంఘటన జరిగింది వారిని 108 అంబులెన్సు లొ వరంగల్ ఎం జి ఎం హాస్పిటల్ కీ తరలించిన స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ ఐ ప్రమోద్ కుమార్

## పీర్జాదిగూడకు వావ్ అవార్డు




**తొలి అక్షరం/ మేడిపల్లి/ జనవరి21:** ప్రస్తుతం బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ఉన్న పూర్వ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్కు వావ్ అవార్డు లభించింది. మున్సిపల్ కార్పొరేషన్ లో తడి పొడి చెత్తను వేరు చేయడంతో పాటు చెత్త సేకరణ నిర్వహణ అనే అంశంపై వెల్ బీయింగ్ అవుట్ ఆఫ్ వెస్ట్"( వావ్) ఆధ్వర్యంలో అవార్డులో ప్రధాన ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పీర్జాదిగూడ కార్పొరేషన్ కమిషనర్ గా పని చేసిన త్రిలేశ్వరరావు, ప్రస్తుత బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజలకు ఈ అవార్డును అందజేశారు.

## మండల కేంద్రంలో దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 21:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఇటీవల చనిపోయిన పట్టణ అధ్యక్షులు ఈదూనూరి సాయి క్రిష్ణ,సోదరుడు మాజీ వార్డు సభ్యులు ఈదూనూరి దిలీప్, తండ్రి ఈదూనూరి వేంకన్న, దశదిన కార్యక్రమంలో పాల్గొని, వారి చిత్రపటం వద్ద పూలు చల్లి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి .ఈ కార్యక్రమంలో నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, లావుద్య తిరుమల్ చౌహాన్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల దరఖాస్తుల ఆహ్వానం




**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 21:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల షాద్ నగర్ లో రసాయన శాస్త్రం లో ఒక అధ్యాపకు ఖాళీ ఉన్నది అని మరియు ఈ ఖాళీని అతిథి అధ్యాపకుని చేత భర్తీ చేయుటకు దరఖాస్తులు ఆహ్వాని ంచనైనది అని ప్రిన్సిపాల్ డాక్టర్ కమల తెలియజేశారు.పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో రసాయన శాస్త్రంలో సాధారణ అభ్యర్థులు 55 శాతం మార్కులతో మరియు , ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు 50% మార్కులతో ఉత్తీర్ణులైన వారు అర్హులు. పీహెచ్డీ, చీజు, SET, SLET అర్హతలు కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. అర్హత కలిగిన అభ్యర్థులు 24/01/2026 వరకు కళాశాలలో దరఖాస్తులు సమర్పించవలెను.అభ్యర్థులకు ఇంటర్వ్యూలు ప్రభుత్వ కళాశాల హయత్ నగర్ లో 27/01/2027 రోజు నిర్వహించబడును.

## ఎస్సీ కమ్యూనిటీ హాల్ భూమి పూజ పనులు ప్రారంభించిన పీసీసీ మెంబర్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి





**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 21:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అప్పారావుపేట గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించిన టీ పీ సీ సీ మెంబర్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ, నెక్కొండ మండలంలోని అప్పలరావుపేట గ్రామంలో సుమారు రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించబోయే ఎస్సీ కమ్యూనిటీ హాల్ గ్రామ ఎస్సీ, ప్రజలకు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఎస్సీ వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, గ్రామాభివృద్ధి పనులకు భవిష్యత్తులో కూడా పూర్తి సహకారం అందిస్తామని గ్రామాభివృద్ధి దిశగా ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కీలకమైన ముందడుగు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, లావుద్య తిరుమల్ చౌహాన్ అప్పలరావుపేట సర్పంచ్ ఉడుగుల అశోక్,సాయి రెడ్డి పల్లి సర్పంచ్ బండారుపల్లి వినయ్ కుమారి, శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ మాలి బిక్షం, మాజీ ఎంపీటీసీ మచ్చ వీరన్న, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


## చిన్నవంగర గ్రామంలో బిల్లులు రాలేదని ప్రభుత్వ పాఠశాల గేటుకు తాళం

- **ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించాలి**
- **మాజీ విద్యా కమిటీ చైర్మన్ కొండ శ్రీను**



**పెద్దవంగర జనవరి 21 తొలి అక్షరం:** మండలం లో చిన్నవంగర గ్రామంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో నిర్మాణం చేపట్టిన భవనానికి సంవత్సరాలు గడిచిన బిల్లులు రాకపోవడంతో చిన్నవంగర గ్రామంలోని పాఠశాల గేటుకు తాళం వేసి నిరసన తెలిపిన మాజీ విద్యా కమిటీ చైర్మన్ కొండ శ్రీను, దీంతో విద్యార్థులు పాఠశాల సమయానికి చేరే సమయంలో తాళాలు వేయడంతో టీచర్లు విద్యార్థులు వెనుతిరిగి వెళ్లిపోవడం జరిగింది. కొండ శ్రీను మాట్లాడుతూ పనులు పూర్తి చేసి గత రెండు సంవత్సరాలు దాటిన ఇప్పటివరకు బిల్లులు రాకపోవడం తో ఎన్నోసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ఏమాత్రం స్పందన లేదన్నారు దీంతో విస్కి పోయి గేట్లకు తాళాలు వేసినామని అన్నారు విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి సంబంధిత వ్యక్తి తో మాట్లాడి నచ్చ చెప్పడంతో చెప్పడంతో పెండింగ్లో ఉన్న బిల్లుల గురించి పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తానే ఆ మాట ఇవ్వడంతో గేటుకు తాళం తీశారు ఇప్పటికైనా పెండింగ్లో ఉన్న బిల్లులను మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని అధికారులను వేడుకుంటున్నామని అన్నారు గత సంవత్సరాలనుంచి ఇబ్బంది పడుతున్న కానీ పిల్లల భవిష్యత్తు కోసం భరించాం. పది పదిహేను రోజులలో బిల్లులు రాకపోతే శాశ్వతంగా గేట్లకు తాళాలు వేయడం జరుగుతుంది అని అన్నారు

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి సన్నద్ధతతో ఉండాలి: రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని





**తొలి అక్షరం/హనుమకొండ: జనవరి 21:**మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని స్థాయిల్లో పూర్తి సన్నద్ధతతో ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు.హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల కార్యాలయం నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ... సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.నామినేషన్ల ప్రక్రియలో ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని తెలిపారు.నామినేషన్లు స్వీకరించే కేంద్రాల్లో గోడ గడియారం ఏర్పాటు చేయడంతో పాటు,నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.పోలింగ్ కేంద్రాలు,కౌంటింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని,ఆర్ఓలు,ఏఆర్ఓల నియామకాలు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.పోలింగ్ సిబ్బంది నియామకంలో 20 శాతం అదనపు సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని తెలిపారు.నూరు శాతం బ్యాలెట్ బాక్స్‌లు సిద్ధంగా ఉండాలని,పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాలు,రిసెప్షన్ కేంద్రాలను ముందుగానే పరిశీలించాలని ఆదేశించారు.ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను వివరాలు అడగగా వాటి వివరాలను కలెక్టర్ వెల్లడించారు.హనుమకొండ జిల్లాలో పరకాల మున్సిపల్ లో 22 వార్డులు ఉన్నాయని తెలియజేశారు. ఎఫ్ ఎస్ టి,ఎస్ ఎస్ టి టీమ్ లను ఏర్పాటు చేశామని,పోలింగ్ మెటీరియల్ను సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. సరిపోను బ్యాలెట్ బాక్సులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. నామినేషన్ కేంద్రాలు,డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ కేంద్రాలు గుర్తించినట్లు చెప్పారు.ఆర్వోలు,వీఆర్వోలను అపాయింట్మెంట్ చేశామని తెలియజేశారు.పరకాల మున్సిపల్లో 22 వార్డుల్లో 44 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అంతా సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదుని కి తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ రవి,పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్య,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరం మరియు మేలుజాతి దూడల ప్రదర్శన

- **గొట్లకొండ సర్పంచ్ భూక్య జనార్ధన్**



**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 21:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని గొట్లకొండ గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ఈ శిబిరంను గ్రామ సర్పంచ్ భూక్య జనార్ధన్,ఉప సర్పంచ్ బానోత్ నవీన్ ప్రారంభం చేసి పశువైద్య శిబిరం ను రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఇట్టి శిబిరం కు హాజరు అయిన నెక్కొండ మండల పశువైద్య అధికారి డాక్టర్ మమత మాట్లాడుతూ కేవలం ఆడ దూ డలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నదని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది.స్థానిక పశువైద్య అధికారి డాక్టర్ మమత వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణి చేయడం జరిగింది. ఈ శిబిరంలో 84 పశువులు రాగా 26 ఎదుకు రానిపశువులకు 26 దూడలకు నట్టల నివారణ మందులు, క్యాల్షియం లవణ మిశ్రమం ఇవ్వడం జరిగింది 8 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు 18 పశువులకు సాధారణ చికిత్సలు చేయడం జరిగింది శిబిరంలో ఏరియా గోపాలమిత్ర సూపర్వైజర్ కె,రఘువీర్ , పశుమిత్రులు బానోత్ సునీత, బి చిన్ని, కె శారదా గోపాలమిత్ర పి వెంకటేశ్వర్లు, మరియు గ్రామ గ్రామ వార్డ్ నెంబర్లు పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## సువర్ణ లక్ష్మి పండుగలో పాల్గొన్న డిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ జనవరి 21:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని అప్పలరావుపేట గ్రామంలో ఎస్సీల కులదైవం సువర్ణ లక్ష్మి పండుగ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొని, కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించి గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన టీ పీసీసీ మెంబర్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంప్రదాయాలు, సంస్కృతి మన సమాజానికి బలమైన పునాదులని, ఎస్సీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని సువర్ణ లక్ష్మి దేవి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, లావుద్యా తిరుమల్ చౌహాన్, అప్పలరావుపేట సర్పంచ్ ఉడుగుల అశోక్,సాయి రెడ్డి పల్లి సర్పంచ్ బండారుపల్లి వినయ్ కుమారి, శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ మాలి బిక్షం,మాజీ ఎంపీటీసీ మచ్చ వీరన్నమార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## షాద్ నగర్ మున్సిపాలిటీలో కాషాయ జండా ఎగరేద్దాం..

- **షాద్ నగర్ పట్టణ బీజేపీ అధ్యక్షుడు కోరమోని హరి భూషణ్ పటేల్ ఆధ్వర్యంలో సమావేశం**
- **భాజపా రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రకాశ్ రెడ్డి, పిలుపు**
- **మున్సిపాలిటీ ఎన్నికలపై ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం**



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 21:** త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని భాజపా షాద్నగర్ మున్సిపాలిటీలో కాషాయ జెండా ఎగరేద్దాం అని భాజపా రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రకాశ్ రెడ్డి, పిలుపునిచ్చారు. మంగళవారం ఈ మేరకు షాద్నగర్ మున్సిపాలిటీ పరిధిలో త్వరలో జరుగనున్న 2026 మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ ఎలక్షన్ సమన్వయ కమిటీ కన్వీనర్ రంగయ్య గౌడ్ ,కో కన్వీనర్ ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారికి భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, షాద్నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అందె బాబయ్య శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ సంస్థాగత బలం బూత్ స్థాయి నుండి ప్రారంభమవుతుందని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో విజయం కోసం పూర్తిగా కృషి చేయాలని తెలిపారు. ప్రతి బూత్ కమిటీ సభ్యుడు తన బాధ్యతను గుర్తించి సమన్వయంతో పనిచేస్తే విజయాన్ని సాధించడం ఖాయమని పేర్కొన్నారు.21 బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు పట్టణంలోని ఏబీ కన్వెన్షన్ హాల్లో బీజేపీ పట్టణ సమావేశానికి హాజరుకావాలని తెలిపారు. ఈ సమావేశంలో , ఎన్నికల వ్యూహాలు, సమన్వయ అంశాలపై విస్తృతంగా చర్చించనున్నారని బిజెపి పట్టణ అధ్యక్షులు హరిభూషణ్ పటేల్ తెలిపారు. ఈ సమావేశంలో యాదాద్రి జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి ఇంచార్జ్ అందె బాబయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు అర్జున్ రెడ్డి,వెంకటేష్ గుప్త ఎలక్షన్ సనన్వయ కమిటీ కన్వీనర్ రంగయ్య గౌడ్, కోకన్వీనర్లు మనోహర్ రెడ్డి, డాక్టర్ విజయకుమార్, కమిటీ సభ్యులు తా, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి....

**• రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని**

**తొలి అక్షరం/హనుమకొండ: జనవరి 21:** మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్ పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్,జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని,షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు,పులపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ,నామినేషన్ల స్వీకరణ,నామినేషన్ పరిశీలన,పోలింగ్ నిర్వహణ కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా సిద్ధం




చేసుకోవాలని అన్నారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ను నియమించాలని అన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రం బయట సిసి కేమేరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు.ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సోషల్ ఎలిమెంట్స్ ను బైండోవర్ చేయాలని అన్నారు.ఎన్నికల ప్రచార పరిశీలన,కౌంటింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన మేర డ్రోన్ కెమెరాలను వినియోగించాలని సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైయినర్లు జిల్లాకు చేరుకుంటారని, సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎలక్టోరోల్ కు సంబంధించిన అన్ని ఫిర్యాదుల పరిష్కారం చేయాలన్నారు.పోలింగ్ కేంద్రాలు,డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్,స్ట్రాంగ్ రూమ్,కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలోని నర్సంపేట,వర్ధన్నపేట మున్సిపాల్టీ లలో ఎన్నికలు నిర్వహనకు చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి చేశామని అన్నారు. ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలు తదితర వివరాలు టి- పోల్ లో నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి మునిసిపాలిటీల పరిధిలో అన్ని చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి పోలి కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్, బయట సీసీ కెమెరా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ నోడల్ అధికారులు ,మునిసిపల్ కమిషనర్లతో మునిసిపల్ ఎన్నికల సంసిద్ధతపై దిశా నిర్దేశం చేశారు. నర్సంపేట, వర్ధన్నపేట మునిసిపల్ కమిషనర్లు భాస్కర్, సుధీర్ కుమార్ సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీలో సాధారణ కార్యకర్త కూడా జాతీయ అధ్యక్షుడు కాగలడు

**45 సం" బీహార్ రాష్ట్ర ఎమ్మెల్యే, యువ నాయకులు నితిన్ నబీన్ బిజెపి జాతీయ నూతన రథసారథి**

**రేపో, ఎల్లుండో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే ముందు ఇందిరమ్మ చీరల పేరుతో కాంగ్రెస్ పార్టీ హైడ్రామా**

**మున్సిపల్ ఎన్నికలలో డబ్బు, మద్యం పేరుతో ఓటర్లను మభ్య పెట్టాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీ**

**2 సంవత్సరాల పాలన పూర్తయిన 90 శాతం హామీలు నెరవేర్చని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం**

**బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం ఋషికేష్**





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 21:** 1951లో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ భారతీయ జనసంఘ్ రాజకీయ పార్టీని స్థాపించారు దాని తర్వాత కాలక్రమేనా రూపాంతరం చెందినదే భారతీయ జనతా పార్టీ 1980వ సంవత్సరం ఏప్రిల్ 6వ తేదీన స్థాపించబడింది.బిజెపి పార్టీ స్థాపించిన 1980 సం"లో పుట్టిన వ్యక్తే ఇవాళ అదే పార్టీకి జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం అరుదైన విషయం నిజమైన ప్రజాస్వామ్య బద్ధమైన పార్టీ బిజెపి పార్టీ అని మరోసారి రుజువైన రోజు ఎందుకంటే 1984 వ సంవత్సరంలో బిజెపి కేవలం 2 ఎంపీ సీట్లతో తన ప్రయాణాన్ని మొదలుపెట్టి ఈరోజు 300 పైచిలుకు ఎంపీ సీట్లతో 3వసారి భారతదేశ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకొని ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో విజయం సాధించింది, కానీ ఇదే కాంగ్రెస్ పార్టీ గడిచిన 3 సాధారణ ఎన్నికలలో దేశవ్యాప్తంగా కనీసం 100 ఎం.పీ సీట్ల మార్కును కూడా దాటడానికి ఆపసోపాలు పడుతున్న పరిస్థితి, కుటుంబ పార్టీలను దేశ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేదు, అలాగే నాయకత్వలేమితో సతమతమవుతున్న కాంగ్రెస్ పార్టీ ఎవరి నియంత్రణలో ఉందో కూడా తెలియని పరిస్థితి, కానీ భారతీయ జనతా పార్టీ గడిచిన గుజరాత్, మహారాష్ట్ర, ఒడిస్సా,బీహార్ రాష్ట్రాలలో బిజెపి తన విజయపతాన్ని కొనసాగిస్తూనే ఉంది ఈసారి దక్షిణాదిన జరిగే కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో కూడా పూర్తి వ్యూహాత్మకంగా వచ్చే ఎన్నికలలో ఇప్పటినుండే సన్నాహాలు చేస్తున్నారు కాబట్టి దేశ ప్రజలందరూ కూడా ఎప్పటికైనా ఈ యొక్క కుటుంబ పార్టీలకు బుద్ధి చెప్పాలని, నిజమైన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను, దేశ రక్షణ, వికసిత్ భారతమే లక్ష్యంగా కొనసాగుతున్న బిజెపి కావున రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను ప్రజలందరూ కూడా ఆదరించాలని కేవలం డబ్బు మద్యంతో ప్రజలను తమ వైపు తిప్పుకోవడానికి ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం ఋషికేష్ తమయొక్క ప్రకటన ద్వారా తెలియజేశారు.

# మహాశివరాత్రికి అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేయాలి

**• వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**తొలి అక్షరం/హనుమకొండ: జనవరి 21:** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో మహాశివరాత్రి పర్వదిన ఏర్పాట్లపై అధికారులు,వేద పండితులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,మేయర్ గుండు సుధారాణి,జీడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో ఫిబ్రవరి 15వ తేదీన జరగనున్న మహాశివరాత్రి వేడుకల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులు,వేద పండితులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...మహాశివరాత్రి పర్వదినానికి అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పూర్తిచేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వేయి స్తంభాల దేవాలయం వద్ద నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు.విద్యుత్ సరఫరా లో ఎక్కడ కూడా అంతరాయం లేకుండా ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.భక్తులు ఇబ్బందులు పడకుండా



క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు.ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.భక్తులకు ఏ చిన్న సమస్య కూడా తలెత్తకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు.పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించాలని సూచించారు.ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ...గతంలో చేసిన ఏర్పాట్ల కంటే ఈ ఉత్సవాల సందర్భంగా అన్ని ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేవిధంగా ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.టెండర్లు త్వరగా పూర్తి చేయాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ... మహాశివరాత్రి ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తిచేయాలన్నారు. మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లను పూర్తి చేసి విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్, మున్సిపల్, పోలీస్, తదితర శాఖల ఆధ్వర్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ...గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వేయి స్తంభాల దేవాలయంలో తాగునీటి సరఫరా చేస్తామని,తాత్కాలిక టాయిలెట్ల నిర్మాణ పనుల ప్రతిపాదనలు తయారు చేశామని, వాటిని పూర్తి చేస్తామన్నారు.వేయి స్తంభాల దేవాలయం,మెట్టుగుట్ట ఆలయాల వద్ద మున్సిపల్ ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ చేపడుతామన్నారు. దేవాదాయ శాఖ ఉప కమిషనర్ రామల సునీత మాట్లాడుతూ... హనుమకొండలోని వేయి స్తంభాల దేవాలయం, మడికొండలోని మెట్టు రామలింగేశ్వర ఆలయాల్లో మహాశివరాత్రి వేడుకలకు దేవాదాయశాఖ తరఫున భక్తుల దర్శనం నిమిత్తం ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. వేయి స్తంభాల దేవాలయం ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఐదు రోజులపాటు జంఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రవి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎండి అజీజ్ ఖాన్,డిఆర్ఓ వైవి గణేష్,హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్,ఏసిపి నరసింహారావు, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్,ఇతర శాఖల అధికారులతో పాటు వేద పండితులు పాల్గొన్నారు.

# ప్రతి తల్లి తన బిడ్డకు పౌష్టికహారం అందించాలి: సూపర్ వైజర్ గౌని లక్ష్మి

**తొలి అక్షరం/మాడుగులపల్లి/జనవరి: 21:** మాడుగులపల్లి మండలంలోని దామరచర్ల ప్రాజెక్టు పరిధి లోని ఇందుగుల గ్రామ పంచాయతీ ఆవరణలో అంగన్వాడి సెంటర్ నందు అన్నప్రాసన వేడుక ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అంగన్వాడీ సూపర్వైజర్ గౌని లక్ష్మి మాట్లాడుతూ గర్భిణీగా ఉన్నప్పుడే సరైన పౌష్టికాహారం తీసుకోని అంగన్వాడీలో అదనపు ఆహారం కూడా తీసుకోవాలి అని వివరించారు. ప్రతి బుధవారం టీకాలు ఆరోగ్య పరీక్షలు చేపించుకొని బిడ్డ యొక్క ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసి ఆరోగ్య పరిస్థితి తగ్గట్టుగా పౌష్టికాహారం తినిపించాలని తెలిపారు. గర్భవతి అని తెలిసిన మొదటి నెల నుండి 9 నెలలు వరకు 12 కేజీలు అదనంగా బరువు పెరగాలి అంగన్వాడి టీచర్ ని ఆశ వర్కర్ ల యొక్క సూచనలు తీసుకొని ఆరోగ్యవంతమైన బిడ్డకి జన్మని ఇవ్వాలి కోరారు. పుట్టిన తర్వాత ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని 7వ నెల నుండి అంగన్వాడి బాలాంతం తో పాటు అదనపు ఆహారం అందించి మూడు సంవత్సరాలు పడేసరికి అంగన్వాడికి పంపించాలన్నారు. అంగన్వాడీ లో పౌష్టికాహారంతో పాటు ఆటపాటలతో విద్యని అందించడం జరుగుతుంది అని అన్నారు. పిల్లలు శారీరకంగా మానసికంగా సాంఘికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. ఈ కార్యక్రమలో అంగన్వాడీ టీచర్ నాగమణి పిరదోసి ఏ ఎన్ ఎం సునీత, ఆశ వర్కర్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



# అక్షర ప్రవీణ జాతీయ పురస్కారం అందుకున్న పెద్దవంగర పోలీస్ మద్దెల సుధాకర్





**పెద్దవంగర జనవరి 21తొలి అక్షరం:** విజయవాడలోని చాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ సంస్థ గోదావరి ఫెస్టివల్స్ ఉమ్మడిగా నిర్వహించిన కళ వేదికలో ... పెద్దవంగర పోలీస్ స్టేషన్ మహబూబాబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్ర నందు విధులు నిర్వహిస్తున్న మద్దెల సుధాకర్ గారిని అక్షర ప్రవీణ జాతీయ పురస్కారంతో కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు కత్తి మండ ప్రతాప్ జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం ఘనంగా సన్మానించారు

# రోడ్డు ప్రమాదాలను నివారిస్తాం

**• రామన్నపేట సీఐ ఎన్. వెంకటేశ్వర్లు: ఎస్సై డి. నాగరాజు**



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 21:** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఎర్రివ్ ఎలైవ్ కాంపైంగ్-2026 ను రామన్నపేట మండలం లో గత వారం రోజుల నుండి సీఐ ఎన్. వెంకటేశ్వర్లు రామన్నపేట ఎస్సై డి నాగరాజు రామన్నపేట నిర్వహించడం జరిగింది. వాహనదారులకు, ఆటో డ్రైవర్ లకు, ట్రాక్టర్ డ్రైవర్ లకు రామన్నపేట ట్రావెల్స్ యజమానులకు, రామన్నపేట లో రోడ్ సెఫ్టి గురించి అవగాహనా కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఇట్టి అవగాహనా కార్యక్రమం లో ప్రజలు రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు సీటు బెల్ట్ ధరించాలి అని తప్పకుండ హేల్మెంట్ దరించి ఉండాలని అదే విదంగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి మరియు ఇన్సురెన్స్ తప్పకుండ ఉండాలని ప్రజలకు తెలియజేసినారు, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ మరియు మద్యం త్రాగి వాహనాలను నడపడం ప్రాణంతకం అని ప్రజలకు తెలియజేసినారు, రోడ్డు ప్రమాదం వలన ఎంతో మంది వికలాంగులుగా మారుతున్నారని మరెందరో ప్రాణాలు కోల్పోయారని తెలియజేసినారు. ఇట్లు డి నాగరాజు స్టేషన్ హౌస్ ఆఫీసర్రామన్నపేట మండలం

# 15వ వార్డ్ కాంగ్రెస్ తాజా మాజీ కౌన్సిలర్ బిఆర్ఎస్ పార్టీలో చేరిక



**తొలి అక్షరం /రామన్నపేట జనవరి 21:** మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ లో చేరిన 15,వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ కౌన్సిలర్ ఏర్పుల తర్షణ రవి కుమార్కౌన్సిలర్ ఏర్పుల తర్షణ రవి కుమార్ ఆధ్వర్యంలో దాదాపు 150 మంది కాంగ్రెస్ కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి , మాజీ మున్సిపల్ ఛైర్మెన్ మందడి సైదిరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరికబిఆర్ఎస్ లో చేరిన వారిలో రమేష్, నాగరాజు, శ్రీను, కోటయ్య, క్రాంతి, వెంకన్న, అశోక్, ఆంజనేయులు తదితర ముఖ్య కార్యకర్తలు చేరారు.

# ఏపీలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల

**తొలి అక్షరం/అన్నమయ్య,జనవరి 21:** ఆంధ్రప్రదేశ్లో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ను ప్రభుత్వం విడుదల చేసింది. 2026 మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. అన్ని పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు జరుగుతాయి. విద్యార్థులు హాల్ టికెట్లు తప్పనిసరిగా తీసుకువెళ్లాలని, పరీక్ష కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలని అధికారులు సూచించారు. విద్యార్థులు పరీక్షలను ప్రశాంతంగా రాయాలని విద్యాశాఖ కోరింది.

## గ్రామస్తుల చెంతకే వైద్య సేవలు: ఘనంగా పశు వైద్య శిబిరం





**తొలి అక్షరం/మాడుగులపల్లి/జనవరి: 21:** మాడుగులపల్లి మండలంలోని కొత్తగూడెం గ్రామంలో బుధవారం పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, గోపాలమిత్ర పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్, పశువులను పరిశీలించి సమగ్ర పశు వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో 32 గేదెలకు వివిధ రకాల వ్యాధులను గుర్తించి, అవసరమైన చికిత్స అందించగా, 40 దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించారు. ఈ శిబిరం ద్వారా గ్రామంలోని పాడి రైతులకు పశు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు, ఉచిత వైద్య సేవలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గడ్డం పద్మ ప్రభాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ సింగం పరమేష్, కొండ జానయ్య, పాడి రైతులు బిక్ష రెడ్డి, శివలింగం, రాజు, హరీష్ రెడ్డి, నరేష్, శంకర్, వెంకన్న, లింగస్వామి, డాక్టర్ సాయిరాం, గోపాలమిత్ర సూపర్వైజర్ శ్రీనివాస్, రవి, సిబ్బంది రాకేష్, కొత్తగూడెం గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

## దళిత వర్కింగ్ జర్నలిస్ట్ గోపిని పరామర్శించిన నాయకులు



దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు లేతకుల గోపి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా, విషయం తెలుసుకున్న దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కటుకూరి ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం జమాండ్లపల్లి లోని వారి గృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ మాసం సంక్రాంతి రోజు అనగా జనవరి 15న డోర్నకల్ నుండి మహబూబాబాద్ కు మోటార్ సైకిల్ పై వస్తుండగా మార్గమధ్యంలో బలపాల గ్రామం సమీపంలో మోటార్ సైకిల్ అదుపుతప్పి పడిపోగా తలకు, కాళ్లు చేతులకు తీవ్ర గాయాలు కాగా తలకు, మోకాలుకు కుట్లు పడినాయి. ఆసుపత్రిలో చికిత్స చేసుకుని ఇంటి వద్ద ఉంటూ చికిత్స తీసుకుంటున్నాడు. గోపిని పరామర్శించిన వారిలో దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు చింతకుంట్ల ఏకాంబరం, కొత్తపల్లి కిషోర్ ఉన్నారు.

## డిఆర్వో వై.వి. గణేష్‌కు ఐఏఎస్ హోదా



**తొలి అక్షరం/హన్మకొండ, జనవరి 21:** హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి( డిఆర్వో )గా విధులు నిర్వర్తిస్తున్న వై.వి. గణేష్ కు ఐఏఎస్ హోదా లభించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ గెజిట్ బుధవారం పలువురు తెలంగాణ అధికారులకు ఐఏఎస్ హోదా కల్పిస్తూ గెజిట్ వెలువరించింది. ఐఏఎస్ పదోన్నతి పొందిన వై వి గణేష్ ను పలువురు అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు.

# ఖాకీకి హృదయం ఉందని నిరూపిస్తున్న అధికారి.. మియాపూర్ ట్రాఫిక్ ఎస్సై సత్యానందం!





- **ఖాకీ అంటే కఠినత్వం కాదుడ బాధ్యత, భరోసా, మానవత్వం**
- **చలానాల వేట కాదు.. ప్రాణాల రక్షణే లక్ష్యం: మియాపూర్ ట్రాఫిక్ ఎస్సై సత్యానందం**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 21:** సాధారణంగా ట్రాఫిక్ పోలీస్ అంటే కఠినత్వం, చలానాలు, వాహనదారులపై ఆగ్రహం అనే భావన ఎక్కువగా కనిపిస్తుంది. అయితే మియాపూర్ ట్రాఫిక్ ఎస్సై సత్యానందం విధులు నిర్వహిస్తున్న తీరును చూస్తే ఆ అభిప్రాయం పూర్తిగా మారుతుంది. ఖాకీని శిక్షకు కాకుండా, భరోసాకు ప్రతీకగా నిలబెడుతున్న అధికారి ఆయనే. 1993లో రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా సేవలు ప్రారంభించిన సత్యానందం, క్రమశిక్షణతో పాటు ప్రజాసేవను లక్ష్యంగా చేసుకొని మూడు దశాబ్దాలుగా పోలీస్ శాఖలో కొనసాగుతున్నారు. వివిధ స్టేషన్లలో పనిచేసి పదోన్నతులు పొందిన ఆయన ప్రస్తుతం మియాపూర్ ట్రాఫిక్ ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. **గుంతలు పూడ్చి ప్రమాదాల నివారణ** రోడ్డు గుంతల కారణంగా వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్న విషయాన్ని గమనించిన సత్యానందం, నిధుల కోసం ఎదురు చూడకుండా తన సొంత ఖర్చుతో సిమెంట్, ఇసుక తెప్పించి బాచుపల్లి, నిజాంపేట్ పరిధుల్లో గుంతలను పూడ్చించారు. అధికారిగా ఆదేశాలు జారీ చేయడానికే పరిమితం కాకుండా, స్వయంగా ముందుకు వచ్చి ప్రజా సమస్యలకు పరిష్కారం చూపడం ఆయన ప్రత్యేకత. **డ్రంక్ అండ్ డ్రైవ్‌పై అవగాహన** డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో చలానాలకంటే అవగాహనకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. వాహనదారులతో సంభాషిస్తూ, ప్రమాదాల వల్ల కుటుంబాలకు కలిగే నష్టాన్ని వివరిస్తూ హెచ్చరిస్తున్నారు. యువత హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే జరిమానా విధించడానికే పరిమితం కాకుండా, తల్లిదండ్రుల ఆశలు, కుటుంబ బాధ్యతలను గుర్తు చేస్తూ హితబోధ చేస్తున్నారు. **ఆడబిడ్డల పట్ల ప్రత్యేక శ్రద్ధ** కాలేజీకి వెళ్లే విద్యార్థినుల పట్ల తండ్రిలాంటి శ్రద్ధ చూపుతూ, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సున్నితంగా హెచ్చరిస్తారు. "జాగ్రత్తగా వెళ్లండి" అనే ఆయన మాట మియాపూర్ పరిధిలో వాహనదారులకు భరోసాగా మారింది. **పోలీస్ అంటే భరోసా** పోలీస్ అంటే భయం కాదు, భరోసా అనే భావనను ప్రజల్లో నాటుతున్న సత్యానందం, ఖాకీకి మానవత్వాన్ని జోడిస్తున్న అధికారిగా గుర్తింపు పొందుతున్నారు. నిబంధనల అమలుతో పాటు ప్రాణాల రక్షణనే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని ఆయన చేస్తున్న సేవలు పోలీస్ శాఖకే గర్వకారణంగా నిలుస్తున్నాయి.

# ప్రజా సమస్యకు పరిష్కార ఘట్టం... రాజుల కొత్తపల్లిలో కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

**రాజుల కొత్తపల్లిలో ప్రజాప్రభుత్వ విజయగాథ.. విద్యుత్ సమస్యకు పరిష్కార ముద్ర!**

**9 నెలలుగా నిరుపయోగంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు పునర్జన్మ**

**గ్రామ సర్పంచ్ కొండ జనార్దన్ రెడ్డి ఉప సర్పంచ్ గణేష్ సారథ్యంలో అభివృద్ధి కార్యాచరణ**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 21:** నెల్లికుదురు మండల కేంద్రంలోని రాజుల కొత్తపల్లి గ్రామంలో దీర్ఘకాలంగా గ్రామస్తులను వేధించిన విద్యుత్ సమస్యకు ఈ రోజు శాశ్వత పరిష్కారం లభించింది. గత తొమ్మిది నెలలుగా నిరుపయోగంగా ఉన్న కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గ్రామ సర్పంచ్ కొండ జనార్దన్ రెడ్డి ఉప సర్పంచ్ గణేష్ అధ్యక్షతన అధికారికంగా ప్రారంభించి గ్రామ ప్రజలకు అంకితం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎనిమిదవ వార్డు సభ్యులు దేగల రమేష్ ప్రారంభించగా, గ్రామంలో ఆనందోత్సాహాల వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో , గ్రామ కార్యదర్శి యాకుబ్ రెడ్డి, కరెంట్ హెల్పర్ పరమేష్ పాల్గొని విద్యుత్ సరఫరా ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే తుల వివేక్, జిలకర వేణు, మాతంగి హరీష్, బొల్లంపల్లి మధు, దంతాల యకయ్య, వరభోజు హరీష్ తదితర గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభంతో గ్రామంలో గృహ అవసరాలతో పాటు వ్యవసాయ, వాణిజ్య కార్యకలాపాలకు సైతం మేలు జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు. ప్రజల మౌలిక వసతులే ప్రథమ ప్రాధాన్యంగా పని





చేస్తామని సర్పంచ్ కొండ జనార్దన్ రెడ్డి ఉప సర్పంచ్ గణేష్ స్పష్టం చేశారు. రాజుల కొత్తపల్లిలో ఈ రోజు అభివృద్ధి దిశగా మరో మైలురాయిగా నిలిచిందని గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు.

# నేడు బోడుప్పల్‌లో విద్యుత్ నిలిపివేత

- **బోడుప్పల్ విద్యుత్ శాఖ ఏఈ ఎన్ .వేణుగోపాల్**




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి21:** వేసవి ముందస్తు ప్రణాళికలో భాగంగా చేపట్టే విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల నరికివేత పనుల కారణంగా గురువారం (జనవరి 22) బోడుప్పల్ పరిధిలోని పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఇంద్రానగర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) ఎన్.వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. **ఏయే ప్రాంతాల్లో అంటే.. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 వరకు:** ఎస్‌బీఆర్ కాలనీ ఫీడర్ పరిధిలోని పద్మావతి కాలనీ, అమ్మసాని వెంకట్‌రెడ్డి కాలనీ, ఆర్నీఎస్ కాలనీ, ఎస్‌బీఆర్ కాలనీ, బీఎల్ నగర్, అంజయ్య ఎన్‌క్లేవ్, టెలిఫోన్ కాలనీ ఫేజ్-11, పీఎన్‌ఆర్ కాలనీ, రెడ్డీస్ కాలనీ, భవానీ నగర్, శుభోదయ కాలనీ, లెక్చరర్స్ కాలనీ, గ్రీన్ సిటీ, అనగాపురి కాలనీ, భీమ్‌రెడ్డి కాలనీ, ఎన్ఐఎన్ కాలనీ. **ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1 వరకు:** సరస్వతీ నగర్ ఫీడర్ పరిధిలోని శ్రీనగర్, సరస్వతీ నగర్, విజయపురి కాలనీ, శ్రీ లక్ష్మీనగర్, ఉదయానగర్, అశోక్ నగర్, ప్రశాంత్ నగర్ ప్రాంతాల్లో సరఫరా ఉండదు. పనుల దృష్ట్యా వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

# సమసమాజ స్వప్నాన్ని నిజం చేసిన లెనిన్: డి. రాజా



**తొలి అక్షరం/ఖమ్మం, జనవరి 21:** మార్క్స్ ఎంగిల్స్ కలలు కన్న సమసమాజ స్వప్నాన్ని నిజం చేసిన మహోన్నతుడు విఐ లెనిన్ అని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా తెలిపారు. రష్యా కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలోనూ లెనిన్ నిర్వహించిన పాత్ర అమోఘమని ఆయన తెలిపారు. లెనిన్ 103వ వర్ధంతి సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గం ఘనంగా నివాళులర్పించింది. లెనిన్ చిత్ర పటానికి డి. రాజా, అమర్జిత్ కౌర్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ మార్క్సిస్టు సిద్ధాంతాన్ని అభివృద్ధి చేసిన లెనిన్ సామ్రాజ్యవాదాన్ని గురించి గొప్పగా విశ్లేషించారన్నారు. పెట్టుబడిదారి సమాజం యొక్క అత్యున్నత దశ సామ్రాజ్యవాదమని లెనిన్ ఉద్బోదించారని రాజా తెలిపారు. లెనిన్ రష్యాలో సైద్ధాంతిక రాజకీయ విషయాలపై దృష్టి సారించారన్నారు. సోషలిస్ట్ సమాజ స్థాపన ద్వారా ఈ ప్రపంచానికి ఒక ఆదర్శవంతమైన, అసమానతలు లేని సమాజాన్ని చూపించారని ఆయన తెలిపారు. పెట్టుబడిదారి సమాజం ప్రస్తుతం ఒక సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటుందని ఈ క్రమంలోనే ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు శక్తులు పురోగమిస్తున్నాయన్నారు. పలు దేశాలలో ప్రజాస్వామిక పద్ధతుల్లో కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం ఇందుకు నిదర్శనమన్నారు. ప్రపంచం ఎదుర్కొంటున్న పలు సమస్యలకు పరిష్కారం మార్క్సిజమేనని ఆయన స్పష్టం చేశారు. మార్క్సిజానికి మించిన ప్రత్యామ్నాయం మరొకటి లేదని రాజా తేల్చి చెప్పారు. ట్రంప్ ప్రపంచ నియంతగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారని రాజా తెలిపారు. అంతర్జాతీయ గుత్తాధిపత్యం కోసం ఆయన ప్రత్నిస్తున్నారని ఆయన తెలిపారు. లెనిన్ ఆశయ సాధనకు కృషి చేయడం ఆయన ఆశించిన సమసమాజ నిర్మాణానికి పాటుపడటమే మనం ఆయనకు ఇచ్చే సరైన నివాళి అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జాతీయ కార్యదర్శులు అమర్జిత్ కౌర్, రామకృష్ణ పాండా, గిరిష్ శర్మ, కె. ప్రకాష్బాబు, పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ, పల్లవస్సుగుప్తా, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# టీ20 ప్రపంచ కప్ 15 జట్ల స్క్వాడ్స్ విడుదల



టీ20 ప్రపంచ కప్ కోసం 15 జట్లను ప్రకటించారు. అంతకుముందు, 15 మంది సభ్యులతో కూడిన టీం ఇండియా జట్టును ప్రకటించారు. దీని తర్వాత, ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు మరియు ఆస్ట్రేలియన్ క్రికెట్ బోర్డు టీ20 ప్రపంచ కప్ కోసం తాత్కాలిక జట్లను ప్రకటించాయి. ఇప్పుడు దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్ మరియు ఆఫ్ఘనిస్తాన్ కూడా తమ టీ20 ప్రపంచ కప్ జట్లను ప్రకటించాయి. దీని ప్రకారం, రాబోయే టీ20 ప్రపంచ కప్‌లో పాల్గొనే 15 జట్లు ఈ క్రింది విధంగా ఉన్నాయి.జింబాబ్వే: సికందర్ రజా (కెప్టెన్), బ్రియాన్ బెన్నెట్, ర్యాన్ బర్లే, గ్రేమ్ క్రీమర్, బ్రాడ్లీ ఎవాన్స్, ÷–లకైవ్ మదాండే, టినోటెండా మపోసా, తడివానాషే మారుమణి, వెల్లింగ్టన్ మసకద్జా, టోనీ మునియోంగా, తషింగా ముసెకివా, లబెస్సింగ్ ముజారబానీ, రిచెర్న్ నైగర్రావానీ, ÷–లబెస్సింగ్ ముజారబానీ, ఇంగ్లాండ్ టీ20 జట్టు (తాత్కాలిక): హ్యారీ బ్రూక్ (కెప్టెన్), రెహాన్ అహ్మద్, జోఫ్రా ఆర్చర్, టామ్ బాంటన్, జాకబ్ బెథెల్, జోస్ బట్లర్, సామ్ కుర్రాన్, లియామ్ డాసన్, బెన్ డకెట్, విల్ జాక్స్, జామీ ఓవర్టన్, ఆదిల్ రషీద్, ఫిల్ సాల్ట్, జోష్ టోంగ్, ల్యూక్ వుడ్.స్ట్రేలియా టీ20 జట్టు (తాత్కాలిక): మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కొన్నోలీ, పాట్ కమ్మిన్స్, టిమ్ డేవిడ్, కామెరాన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమాన్, ÷–లగెన్ మాక్స్‌వెల్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా.ఒమన్ టీ20 జట్టు: జతీందర్ సింగ్ (కెప్టెన్), వినాయక్ శుక్లా, మహ్మద్ నదీమ్, షకీల్ అహ్మద్, హమ్మద్ మిర్జా, వసీం అలీ, కరణ్ సోనోవాల్, షా ÷సైల్, నదీమ్ ఖాన్, సుఫ్యాన్ మెహమూద్, జై ఒడెదర, షఫీక్ జాన్, ఆశిష్ రమానంది, హసీన్ ఒడెదర, జితేన్.దక్షిణాఫ్రికా టీ20 జట్టు: ఐడెన్ మార్క్రామ్ (కెప్టెన్), క్వింటన్ డి కాక్, టోనీ డి జోర్జి, డెవాల్డ్ బ్రీవిస్, డేవిడ్ మిల్లర్, డొనోవన్ ఫెరీరా, మార్కో జాన్సెన్, కేశవ్ మహరాజ్, కగిసో రబడ, క్వేనా మఫాకా, లుంగి ఎన్‌గిడి, జాసన్ స్మిత్, కార్బిన్, జార్జి లిన్నియా, జార్జి లిన్నియా.నెదర్లాండ్స్ టీ20 జట్టు: స్కాట్ ఎడ్వర్డ్స్ (కెప్టెన్), కోలిన్ అకెర్మాన్, నోహ్ క్రూస్, బాస్ డి లీడే, ఆర్యన్ దత్, ఫ్రెడ్ క్లాసెన్, కైల్ ÷–లకైన్, మైఖేల్ లెవిట్, జాక్ లియోన్-కాచెట్, మాక్స్ ఓ'డౌడ్, లోగాన్ వాన్ బీక్, టిమ్ వాన్ మ్వెలోఫ్, టిమ్ వాన్ మ్వెలోఫ్ మీకెరెన్, సాకిబ్ జుల్ఫికర్.ఆఫ్ఘనిస్థాన్ టీ20 జట్టు: రషీద్ ఖాన్ (కెప్టెన్), నూర్ అహ్మద్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, సైదిఖుల్లా అటల్, ఫజల్‌హాక్ ఫరూకీ, రహ్మానుల్లా గుర్బాజ్, నవీన్ ఉల్ హక్, మహ్మద్ ఇషాక్, షాహిదుల్లా కమల్, మహ్మద్ నబీ, అజ్మతుల్లా నబీ, అజ్మతుల్లా నబీ, అజ్మతుల్లా నబీజే దర్విష్ రసూలీ, ఇబ్రహీం జద్రాన్.నమీబియా ÷20 జట్టు: గెర్హార్డ్ ఎరాస్మస్ (కెప్టెన్), జేన్ గ్రీన్, బెర్నార్డ్ స్కోల్ట్జ్, రూబెన్ ట్రంపెల్మాన్, ఏప స్మిత్, జాన్ ఫ్రీలింక్, లారెన్ స్టీన్‌క్యాంప్, మలన్ క్రుగర్, నికోల్ లాఫ్టీ-ఈటన్, జాక్ బ్రాసెల్, బెన్ షికోంగో, ఏఅ బాల్ట్, డిలాన్ లీచర్, చిఖ హీంగెబర్గ్, మాక్స్ హింగో.న్యూజిలాండ్ టీ20 జట్టు: మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), ఫిన్ అలెన్, మైఖేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, జాకబ్ డఫీ, లాకీ ఫెర్గూసన్, మాట్ హెన్రీ, డారిల్ మిచెల్, ఆడమ్ మిల్నే, జేమ్స్ నీషమ్, ÷–లగెన్ ఫిలిప్స్, రాచిన్ రవీంద్ర, టిమ్ సీఫెర్ట్, ఇష్ సోధి.ఐర్లాండ్ టీ20 జట్టు: పాల్ స్టిర్లింగ్ (కెప్టెన్), మార్క్ అడైర్, రాస్ అడైర్, బెన్ కాలిట్జ్, కర్టిస్ కాంపర్, గారెత్ డెలానీ, జార్జ్ డాక్రెల్, మాథ్యూ హంఫ్రీస్, జోష్ లిటిల్, బారీ మెక్‌కార్తీ, హ్యారీ టెక్టర్, టిమ్ టెక్టర్, లోర్కాన్ టక్కర్, బెన్ వైట్, క్రెయిగ్ యంగ్బంగ్లాదేశ్: లిటన్ దాస్ (కెప్టెన్), తాంజిద్ హసన్, పర్వేజ్ హొళస్సేన్ ఎమాన్, సైఫ్ హసన్, తౌహిద్ హృదయ్, షమీమ్ హొళస్సేన్, క్వాజీ నూరుల్ హసన్ సోహన్, షక్ మహేదీ హసన్, రిషాద్ హొళస్సేన్, నసుమ్ అహ్మద్, ముస్తాఫిజుర్ రహమాన్, తన్‌జీమ్ ఎ హసన్, తన్‌జీమ్ ఎ హసన్.ఇటలీ టీ20 జట్టు: వేన్ మాడ్సెన్ (కెప్టెన్), మార్కస్ కాంపోపియానో, జియాన్ పియరో మీడే, జైన్ అలీ, అలీ హసన్, క్రిషన్ జార్జ్, హ్యారీ మానెంటి, ఆంథోనీ మోస్కా, జస్టిన్ మోస్కా, సయ్యద్ నఖ్వీ, బెంజమిన్ మనేంటి, జస్‌ప్రీత్ సింగ్, గ్రాంట్ స్మత్స్, గ్రాంట్ స్మత్స్.నేపాల్ టీ20 జట్టు: రోహిత్ పౌడెల్ (కెప్టెన్), దీపేంద్ర సింగ్ ఎయిరి, సందీప్ లామిచానే, కుశాల్ ఆసిఫ్ షేక్, సందీప్ జోరా, ఆరిఫ్ షేక్, బసీర్ అహ్మద్, సోంపాల్ కమీ, కరణ్ కెసి, నందన్ యాదవ్, గుల్షన్ ఝూ, బి షేర్ రాజభమ్సీ, లోకేశ్ రాజభంసీ, లోకేశ్‌కెనడా టీ20 జట్టు: దిల్‌ప్రీత్ బజ్వా (కెప్టెన్), అజయ్‌వీర్ హుండాల్, అన్ష్ పటేల్, ధిల్లాన్ హెలిగర్, హర్ష్ ఠాక్రే, జస్కరన్‌దీప్ భట్టర్, కలీమ్ సనా, కన్వర్‌పాల్ తత్గూర్, నవనీత్ ధలీవాల్, నికోలస్ కిర్టన్, రవీందర్‌పాల్ సింగ్, సాద్ బిన్ యూ జాఫ్రే, శివంబ్రా శర్మ, మోబ్రా షర్యస్ యువరాజ్ సమ్రా.భారత టీ20 జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా, వాషింగ్టన్ కీపర్ (వాషింగ్టన్ కీపర్), క్వింగ్టన్ కీపర్ రింకూ సింగ్.



# చరిత్ర సృష్టించిన అభిషేక్ శర్మ!

టీమిండియా స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో 25 బంతుల్లోపే అత్యధిక హాఫ్ సెంచరీలు నమోదు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. అంతేకాకుండా ఈ పొట్టి ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 5వేల పరుగులు చేసిన బ్యాటర్‌గా రికార్డ్ సాధించాడు. న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా నాగ్‌పూర్ వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించడం ద్వారా అభిషేక్ శర్మ ఈ ఫీట్ సాధించాడు.అంతర్జాతీయ టీ20ల్లో 25 బంతుల్లోపే హాఫ్ సెంచరీ సాధించడం అభిషేక్ శర్మకు ఇది 8వ సారి. ఈ క్రమంలో అతను ఇంగ్లండ్ బ్యాటర్ ఫిల్ సాల్ట్, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వెస్టిండీస్ ప్లేయర్ ఎవిన్ లూయిస్‌లను అధిగమించాడు. ఈ ముగ్గురు బ్యాటర్లు 25 బంతుల్లోపు 7 హాఫ్ సెంచరీలు నమోదు చేశారు.న్యూజిలాండ్‌పై అత్యంత వేగంగా భారత బ్యాటర్ నమోదు చేసిన టీ20 హాఫ్ సెంచరీ కూడా ఇదే. ఈ క్రమంలో అతను కేఎల్ రాహుల్, రోహిత్ శర్మల రికార్డ్‌ను అభిషేక్ శర్మ అధిగమించాడు. ఈ ఇద్దరూ 23 బంతుల్లో న్యూజిలాండ్‌పై హాఫ్ సెంచరీ సాధించగా.. అభిషేక్ శర్మ 22 బంతుల్లో హాఫ్ సెంచరీ బాది ఈ రికార్డ్‌ను బ్రేక్ చేశాడు.ఈ మ్యాచ్‌లో విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిన అభిషేక్ శర్మ తృటిలో సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. 35 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్స్‌తో 84 పరుగులు చేసి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. అతని విధ్వంసంతో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 238 పరుగుల భారీ స్కోర్ చేసింది.

# ప్రపంచకప్ గెలవాలంటే రోహిత్ శర్మనే కెప్టెన్‌గా ఉండాలి

## మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ సూచన



సీసీ వన్డే ప్రపంచకప్ 2027లో టీమిండియా విజేతగా నిలవాలంటే రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగించాలని మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ అన్నాడు. అసలు కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించాల్సిన అవసరం ఏం ఉందని ప్రశ్నించాడు. న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో 2-1తో టీమిండియా ఓటమిపాలైన సంగతి తెలిసిందే.38 ఏళ్ల తర్వాత భారత గడ్డపై న్యూజిలాండ్ వన్డే సిరీస్ గెలిచింది. దాంతో టీమ్‌మేనేజ్‌మెంట్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ పరాజయం నేపథ్యంలో ఓ స్పోర్ట్స్ వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మనోజ్ తివారీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించాల్సిన అవసరం ఏం ఉంది? ఇప్పటికీ రోహిత్ శర్మ కెప్టెన్‌గా కొనసాగి ఉంటే న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో ఫలితం మరోలా ఉండేది. ఎందుకంటే రోహిత్ శర్మ సారథ్యంలో భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినప్పుడు జట్టు సరైన దిశలో నడుస్తుందని నేను భావించాను.ఇప్పటికీ మించిపోయిందేమీ లేదు. రోహిత్ శర్మకు తిరిగి కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలి. వన్డే ప్రపంచకప్ సమీపిస్తున్న తరుణంలో బీసీసీఐ తన తప్పును తెలుసుకొని సరిదిద్దుకోవాలి. ఇది ప్రపంచకప్‌కు సంబంధించిన విషయం. ఏదో ఒక ద్వైపాక్షిక సిరీస్ లేదా సాధారణ టోర్నీ గురించి మనం మాట్లాడటం లేదు. దేశం గర్వించే మెగా టోర్నీ కోసం అనుభవం కలిగిన సారథి అవసరం.రోహిత్ శర్మకు అపారమైన అనుభవం ఉంది. అంతర్జాతీయ క్రికెట్‌లో శుభ్‌మన్ గిల్‌కు కెప్టెన్‌గా అనుభవం లేదు. రోహిత్ అతని కంటే చాలా ముందున్నాడు. అనుభవం కలిగిన కెప్టెనా? కాదా? అనేది వారి ఫీల్డ్ సెటప్, బౌలింగ్ మార్పులు, ఏ బౌలర్‌తో ఏ ఎండ్ నుంచి బౌలింగ్ చేయిస్తున్నారు? అనే విషయాలతో తెలిసిపోతుంది.హిత్ శర్మ.. శుభ్‌మన్ గిల్ కంటే ఎంతో గొప్ప సారథి. అందుకే హిట్ మ్యాన్ సక్సెస్‌ఫుల్ కెప్టెన్‌గా నిలిచాడు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో కూడా భారత్ ప్రపంచకప్ గెలవవచ్చు. కానీ రోహిత్‌తో పోల్చినప్పుడు అతను అనుభవం లేని కెప్టెన్‌గా కనిపిస్తున్నాడు. గిల్ కెప్టెన్సీలో కంటే రోహిత్ సారథ్యంలో టీమిండియా గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.'అని మనోజ్ తివారి చెప్పుకొచ్చాడు.

# హార్దిక్ పాండ్యాపై ఆకాశ్ చోప్రా ప్రశంసల జల్లు




హార్దిక్ పాండ్యాపై మాజీ క్రికెటర్, కామెంటేటర్ ఆకాశ్ చోప్రా ప్రశంసల జల్లు కురిపించాడు. హార్దిక్ పాండ్యాలా బంతితో పాటు బ్యాట్‌తో రాణించే ఆటగాడు ఈ ప్రపంచంలోనే లేడని కొనియాడాడు. అతను లేకుంటే టీమిండియా కాంబినేషన్ అసంపూర్ణమని అభిప్రాయపడ్డాడు.హార్దిక్ పాండ్యాతోనే టీమిండియాకు సరైన కాంబినేషన్ లభిస్తుందని తెలిపాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 ముందు టీమిండియా తమ చివరి ద్వైపాక్షిక టీ20 సిరీస్‌కు సిద్దమైంది. న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో బరిలోకి దిగనుంది. టీమ్ కాంబినేషన్‌ను ÷నైల్ చేసేందుకు మేనేజ్‌మెంట్ ఈ సిరీస్‌ను వాడుకోనుంది.ఈ సిరీస్ నేపథ్యంలోనే తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన ఆకాశ్ చోప్రా.. టీమిండియాకు హార్దిక్ పాండ్యా ఎంత కీలకమో వివరించాడు. 'హార్దిక్ పాండ్యా లేకుంటే టీమిండియా కాంబినేషన్ అసంపూర్ణంగా ఉంటుంది. ఈ ప్రపంచంలోనే హార్దిక్ లాంటి ఆటగాడు మరొకరు లేరు.

# టీమ్ ఇండియా బ్యాటింగ్ ఆర్డర్‌లో కీలక మార్పులు




న్యూజిలాండ్‌తో బుధవారం నుంచి ప్రారంభం కానున్న టీ20 సిరీస్‌కు సంబంధించి టీమ్ ఇండియా బ్యాటింగ్ ఆర్డర్‌లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. గాయం కారణంగా దూరమైన తిలక్ వర్మ స్థానంలో నెంబర్ 3లో ఎవరు ఆడతారనే ఉత్కంఠకు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెరదించారు. శ్రేయస్ అయ్యర్ జట్టులో ఉన్నప్పటికీ, ఇషాన్ కిషన్‌కే ఆ బాధ్యతలు అప్పగించాలని మేనేజ్మెంట్ నిర్ణయించింది.భారత్ వర్సెస్ న్యూజిలాండ్ మధ్య నాగ్‌పూర్ వేదికగా జరగనున్న మొదటి టీ20 మ్యాచ్‌కు ముందు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడాడు. గాయపడిన తిలక్ వర్మ స్థానంలో ఇషాన్ కిషన్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తాడని ఆయన స్పష్టం చేశాడు. నిజానికి తిలక్ స్థానంలో శ్రేయస్ అయ్యర్ జట్టులోకి వచ్చినప్పటికీ, ఇషాన్‌ను ఎంచుకోవడానికి గల కారణాన్ని సూర్య వివరించాడు.'ఇషాన్ కిషన్ మా టీ20 ప్రపంచకప్ 2026 జట్టులో సభ్యుడు. ప్రపంచకప్ జట్టులో ఉన్న ఆటగాళ్లకు తగినన్ని అవకాశాలు ఇవ్వడం మా బాధ్యత. అందుకే అతను మూడో స్థానంలో బరిలోకి దిగుతాడు' అని సూర్య పేర్కొన్నారు. ఇషాన్ గత ఏడాదిన్నర కాలంగా భారత్ తరపున ఆడకపోయినప్పటికీ, దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ఫామ్‌ను కనబరుస్తున్నాడని సూర్య కితాబు ఇచ్చాడు.శ్రేయస్ అయ్యర్ ఒక స్పెషలిస్ట్ బ్యాటర్ అయినప్పటికీ, అతను కేవలం తిలక్ వర్మకు తాత్కాలిక రీప్లేస్‌మెంట్‌గా మాత్రమే మొదటి మూడు మ్యాచ్‌లకు ఎంపికయ్యాడు. కానీ ఇషాన్ కిషన్ ఇప్పటికే ప్రపంచకప్ ప్రధాన జట్టులో ఉండటంతో, టీమ్ కాంబినేషన్ దృష్ట్యా అతనికే ఓటు వేశాడు. ఒకవేళ 4 లేదా 5వ స్థానాల గురించి చర్చ జరిగితే సమీకరణాలు వేరుగా ఉండేవని, కానీ ప్రస్తుతం నెంబర్ 3కి ఇషానే సరైన ఎంపిక అని కెప్టెన్ స్పష్టం చేశాడు.తన స్వంత బ్యాటింగ్ స్థానం గురించి మాట్లాడుతూ.. సూర్యకుమార్ తాను ఏ స్థానంలోనైనా ఆడటానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. 'నాకు నెంబర్ 4లో మెరుగైన రికార్డు ఉంది. కానీ, జట్టు అవసరాలను బట్టి నెంబర్ 3లో కూడా ఆడగలను. ఒకవేళ సంజూ శాంసన్ అవుట్ అయితే, పరిస్థితిని బట్టి రైట్ హ్యాండ్ బ్యాటర్ అవసరమైతే నేనే ముందుకు వెళ్తాను' అని అన్నాడు.గత కొద్దికాలంగా ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్న సూర్య, తన సహజ సిద్ధమైన ఆట తీరును మార్చుకోనని తేల్చి చెప్పాడు. 'నాకు పరుగులు రాకపోవచ్చు, కానీ నా శైలిని మార్చుకోలేను. గత 3-4 ఏళ్లుగా నాకు సక్సెస్ ఇచ్చిన పద్ధతిలోనే బ్యాటింగ్ చేస్తాను. నెట్స్‌లో నేను ఎప్పుడూ ఆడేలాగే ఆడుతున్నాను' అని ధీమా వ్యక్తం చేశాడు.వ్యక్తిగత రికార్డుల కంటే జట్టు గెలుపే తనకు ముఖ్యమని సూర్య గుర్తు చేశాడు. 'నేను టెన్నిస్ లేదా టీటీ లాంటి వ్యక్తిగత క్రీడలు ఆడితే నా ఫామ్ గురించి ఆందోళన చెందేవాడిని. కానీ ఇది టీమ్ గేమ్. 14 మంది ఆటగాళ్లను చూసుకోవాల్సిన బాధ్యత కెప్టెన్‌గా నాపై ఉంది. జట్టు గెలిస్తే నేను సంతోషిస్తాను' అని ముగించాడు.

# సోషల్ మీడియా విమర్శలకు దూరం

## దురంధర్ మూవీపై సారా అర్జున్



ఇటీవల సంచలనం సృష్టించిన చిత్రం 'ధురంధర్' విజయం ఎంతటి హాట్ టాపిక్‌గా మారిందో.. ఇందులో ప్రధాన పాత్రలో నటించిన నటీనటుల మధ్య వయసు వ్యత్యాసం కూడా అంతే వైరల్ అయ్యింది. రణ్‌వీర్ సింగ్ , సారా అర్జున్ మధ్య 20 ఏళ్ల వయసు తేడా ఉండడంతో ఈ సినిమా టీజర్ వచ్చినప్పటినుంచే విమర్శలు మొదలయ్యాయి. తాజాగా దీనిపై సారా అర్జున్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. తాను ఇలాంటి విషయాలు పట్టించుకోను అని అన్నారు. ఇవన్నీ సోషల్ మీడియాలో వచ్చిన విమర్శలే కదా.. నేను సామాజిక మాధ్యమాల్లో పెద్దగా యాక్టివ్‌గా ఉండను. అందుకే అవి నా వరకు రాలేదు. అయినా.. ఒక విషయంపై ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయి. 'మనం ప్రశాంతంగా ఉందాం.. పక్కవారిని ప్రశాంతంగా ఉండనిద్దాం' అనే సిద్ధాంతాన్ని నేను నమ్ముతాను. పాటిస్తాను. నాకు 'ధురంధర్' కథ నచ్చింది. ఆ కథకు నేను న్యాయం చేస్తానని అనిపించింది. అందుకే ఓకే చేశా. బహుశా దీనిగురించి టీజర్ వచ్చినప్పుడే మాట్లాడుకున్నారు. నేను ఆ సమయంలో అసలు ఫోన్ చూడలేదు' అని చెప్పారు. 'నేను చదువుకున్న బోర్డింగ్ స్కూల్‌లో మాకు ఫోన్ లేదు. బయటకు వచ్చిన దగ్గర నుంచి వరుస సినిమాలతో బిజీగా ఉన్నా. అందుకే సోషల్ మీడియా అలవాటు కాలేదు. ఏదైనా పోస్ట్ చేయాలనుకున్నప్పుడు చేస్తానంతే. వినోదం కోసం ఇతర మార్గాలు ఎంచుకుంటా. విరామ సమయంలో ట్రిప్‌లకు వెళ్తుంటా. నేను ఒకేచోట ఎక్కువ రోజులు ఉండలేను' అని సారా అర్జున్ చెప్పారు. ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ధురంధర్' గతేడాది డిసెంబర్ 5న విడుదలై సంచలన విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పటికీ థియేటర్‌లలో సందడి చేస్తోంది. ఇప్పటి వరకూ ప్రపంచవ్యాప్తంగా రూ. 1,283 కోట్లు వసూలు చేసింది.

----



# పవన్ సార్.. ప్రధాని స్థాయికి

## నటి నిధి అగర్వాల్



తన సినిమాల విడుదల సమయాల్లోనే కాకుండా తరచూ ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ పలు ఆసక్తికర విషయాలను పంచుకుంటూ ఉంటారు నటి నిధి అగర్వాల్. తాజాగా ఆమె ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొని పవన్ కల్యాణ్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. పవన్ కల్యాణ్ ఎంతోమందికి దేవుడితో సమానం. ఆయనంటే అంత క్రేజ్ ఉంది. అలాంటి అభిమానం కొందరికి మాత్రమే సొంతం. ఆయన కూడా అభిమానులను అలానే చూసుకుంటారు. ఆయనతో కలిసి వర్క్ చేసేటప్పుడు నేను ప్రత్యక్షంగా చూశాను. కలిసిన అందరితో బాగా మాట్లాడతారు. 'హరిహర వీరమల్లు'కు వర్క్ చేసే సమయంలో చాలా మంది నా దగ్గరకు వచ్చి 'మీరు మా దేవుడితో వర్క్ చేస్తున్నారు' అని అనేవారు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకోవచ్చు. ఎప్పుడూ పాజిటివ్‌గా ఉంటారు. వందశాతం కష్టపడతారు. ఎలాంటి విషయాన్నైనా ధైర్యంగా చెబుతారు. నిజాయతీగా ఉంటారు. సినిమాలతో సంబంధం లేకుండా ప్రజలు ఆయన్ని ఇష్టపడతారు. భవిష్యత్తులో ఆయన ప్రధాని అయినా ఆశ్చర్యపడను' అని నిధి అన్నారు.ఒకరిని ఉన్నతస్థానాలకు తీసుకెళ్లడానికి కాకుండా.. తొక్కేయడానికి భారీగా డబ్బులు ఖర్చు చేస్తున్నారు. నటీనటులకు కూడా ఎమోషన్స్ ఉంటాయి. నెగెటివ్ ప్రచారం వల్ల మానసికంగా కుంగిపోతారు. వాళ్లతో పాటు వాళ్ల కుటుంబాలు కూడా ఎంతో బాధను అనుభవిస్తాయని నిధి ఆవేదన వ్యక్తం చేశారు.

---------



# నవీన్ చంద్ర హనీ మూవీ

నవీన్ చంద్ర కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'హనీ'. ఈ సినిమాకు కరుణకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. క్షుం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 6న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. టీజర్ చూస్తుంటే.. ఈ చిత్రం నిజ జీవిత సంఘటనల ఆధారంగా, సమాజంలోని మూఢనమ్మకాలు మరియు అంధ విశ్వాసాల నేపథ్యంలో రూపొందింది. సాధారణ హారర్ సినిమాలకు భిన్నంగా, కేవలం భయపెట్టడమే కాకుండా ఒక మార్మిక ప్రపంచాన్ని ఈ టీజర్‌లో ఆవిష్కరించారు. చీకటి, నిశ్శబ్దం, మర్మమైన శక్తుల కలయికతో దర్శకుడు కరుణ కుమార్ వెన్నులో వణుకు పుట్టించే విజువల్స్‌ను వెండితెరపైకి తీసుకొస్తున్నారు. ప్రధాన పాత్రలో నవీన్ చంద్ర నటన, దివ్య పి÷–లశై, దివి, రాజా రవీంద్రల గూఢమైన పాత్రలు సినిమాపై మరింత ఆసక్తిని కలిగిస్తున్నాయి. అజయ్ అరసాడ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు ప్రధాన బలమని చెప్పవచ్చు. నాగేష్ బానెల్ సినిమాటోగ్రఫీ, మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటింగ్ ఈ చిత్రానికి సాంకేతిక హంగులను జోడించాయి. సైకలాజికల్ డెప్త్ మరియు సోషల్ రిలెవెన్స్ ఉన్న ఈ 'హనీ' చిత్రం ఫిబ్రవరి 6న థియేటర్లలో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించనుంది.

# జూనియర్ ఎన్టీఆర్ కు స్వల్ప అనారోగ్యం.. షూటింగ్ కు బ్రేక్!





యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ చిత్రం 'డ్రాగన్'పై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. కొన్ని నెలల గ్యాప్ తర్వాత ఇటీవల షూటింగ్ ను తిరిగి ప్రారంభించిన చిత్రబృందం, హైదరాబాద్‌లో నైట్ షెడ్యూల్‌లో జెట్ స్పీడ్‌తో షూటింగ్ నిర్వహిస్తోంది. రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మలయాళ స్టార్ టోవినో థామస్, సీనియర్ నటుడు బిజూ మీనన్ కీలక పాత్రలను పోషిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ అనిల్ కపూర్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ భారీ ప్రాజెక్ట్ ను నిర్మిస్తోంది.అయితే తాజాగా షూటింగ్ కు స్వల్ప బ్రేక్ పడింది. గత కొన్ని రోజులుగా ఎన్టీఆర్ స్వల్ప జలుబుతో బాధపడుతున్నట్లు సమాచారం. ఆరోగ్య సమస్య పెద్దది కాకపోయినా, పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలనే ఉద్దేశంతో యూనిట్ షూటింగ్ ను తాత్కాలికంగా నిలిపివేసింది. ఇప్పటికే కొన్ని కారణాల వల్ల ఆలస్యమైన ఈ సినిమా షూట్ కు మరోసారి బ్రేక్ పడినా, ఇది కేవలం ఒకటి లేదా రెండు రోజులకు మాత్రమేనని యూనిట్ స్పష్టం చేసింది. త్వరలోనే షూటింగ్ మళ్లీ ప్రారంభమవుతుందని సమాచారం.ప్రశాంత్ నీల్ ఈ సినిమాను హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిస్తున్నారు. మొదట 2026 జనవరి 26న విడుదల చేస్తామని ప్రకటించినా, షూటింగ్ ఆలస్యం కారణంగా రిలీజ్‌ను 2027కి వాయిదా వేశారు.

# చిరంజీవి సినిమాలో కృతి శెట్టి

సినిమాల్లో ఒక హిట్ కొట్టడం కంటే ఆ హిట్‌ను కొనసాగిస్తూ అవకాశాలు దక్కించుకోవడమే అసలైన సవాల్. ఈ విషయాన్ని చాలా మంది హీరోహీరోయిన్ల కెరీర్ స్పష్టంగా చెబుతుంది. ఇప్పుడు అదే పరిస్థితిని ఎదుర్కొంటున్న హీరోయిన్ కృతిశెట్టి గురించి టాలీవుడ్‌లో మళ్లీ చర్చ మొదలైంది.
'ఉప్పెన' సినిమాతో ఒక్కసారిగా స్టార్‌డమ్ తెచ్చుకున్న కృతి... ఆ తర్వాత వరుసగా సినిమాలు చేసినా ఆశించిన స్థాయి విజయాలు మాత్రం దక్కలేదు. మంచి నటిగా గుర్తింపు ఉన్నప్పటికీ, కమర్షియల్‌గా పెద్ద హిట్ లేకపోవడంతో ఆమె కెరీర్ కొంత స్లో అయిందనే చెప్పాలి. అయితే ఇప్పుడు ఆమెకు మరోసారి భారీ అవకాశం దక్కినట్టు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.ఇటీవలే 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్న మెగాస్టార్ చిరంజీవి... తన తదుపరి సినిమాకు సిద్ధమవుతున్నారు. దర్శకుడు బాబీతో చిరు మరోసారి కలిసి పనిచేయనున్నారు. ఈ సినిమా ఈ నెలలో లాంచ్ అయ్యే అవకాశముండగా, మార్చి నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుందని సమాచారం.



